# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21, జనవరి 2025 | 16 పేజీలు


## దావోస్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ



16లో.. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం పరస్పర చర్చలు

# కొత్తకార్డులు కొందరికే

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కులగణన సర్వేను ప్రామాణికంగా తీసుకుని గుర్తించడం జరిగిందని సదరు లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలోని అధికారులకు అందజేసి ఒడపోత కార్యక్రమానికి జిల్లా అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. రేషన్‌కార్డు లేని కుటుంబాలను గుర్తించడం జరిగిందని సదరు జాబితాలను వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకం గా యేండ్ల తరబడి నుంచి రేషన్‌కార్డుల కోసం నిరీక్షణలు చేస్తున్న నిరుపేదలను అక్కున చేర్చు కోవడానికి రేషన్‌కార్డుల మంజూరుకు పచ్చజెండా ఊపిన జాబితాలో అర్హులైన లబ్ధిదారుల కుటుం బాల పేర్లు భారీ సంఖ్యలో గల్లంతయ్యాయి. ప్రభుత్వం ఒకవైపు దిద్దుబాటు చర్యల్లో భాగంగా ఈ నెల 21 నుంచి 25 వరకు గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో రేషన్‌కార్డు లేని లబ్ధిదా రులందరూ ఈ ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదా రులందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇస్తున్నా గ్రామాల్లోని అలజడి మాత్రం తొలగిపోవడం లేదు. ఇప్పటికైనా ప్రజాపాలన పేరిట ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా..

2లో..

**ప్రజాపాలన దరఖాస్తులు పక్కకు**

**అర్హులకు దక్కని చోటు**

**గ్రామాల్లో తొలగని ఆందోళనలు**

**కులగణన సర్వేనే ప్రమాణికం**

**గ్రామసభల్లో నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధం అవుతున్న లబ్ధిదారులు**

**సాగదీతకే పరిమితమైన సవరణలు**





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: దశాబ్దాల తరబడి నుంచి ఊరిస్తూ వచ్చిన రేషన్‌కార్డుల మంజూరు ప్రయోజనం కొందరికే ప్రయోజనం చేరే అవకాశాలు జిల్లాలో కనిపిస్తున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి లబ్ధిదారుడికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం భావించిన ప్రజాపాలనలో స్వీకరించిన ధరఖాస్తుల్లో అనేకమంది లబ్ధిదారులు తెల్లకాగితాలపై రేషన్‌కార్డుల కోసం అధికారులకు ధరఖాస్తులు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ... గత 2023 డిశంబర్ 28 నుంచి 2024 జనవరి 06 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌ల అమలులో భాగంగా ప్రజాపాలన పేరిట స్వీకరించిన ధరఖాస్తుల్లో రేషన్‌కార్డు లేని లబ్ధిదారులందరూ ధరఖాస్తులు చేసుకున్నా ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన జాబితాలో చోటు దక్కలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. గత ఐదారేళ్ళుగా అనేకమంది లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల్లో తమ కుటుంబసభ్యుల వివరాలను అదనంగా చేర్చాలని, దొర్లిన తప్పులను సరిచేయాలని మీ సేవా కేంద్రాల ద్వారా చేసుకున్న సవరణలు సాగదీతతకే పరిమితమవుతున్నాయే తప్ప పరిష్కార మార్గానికి నోచుకోకుండా పోయిందని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

రామడుగు ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.



16లో..

## చిరుత దాడిలో పేయ్యదూడ మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త: చిరుత దాడిలో పేయ్యదూడ మృతి చెందిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన రాస మల్ల రాజు తన పేయ్యదూడ దూడను చింతలచెరువు సమీపంలోని వ్యవసాయ పాకలో కట్టేసి తెల్లవారి వెళ్లి చూసేసరికి పే దూడ మృతి చెందింది. అక్కడ చిరుత సంచరించిన ఆనవాళ్లు ఉండడంతో తక్షణం అటవీశాఖ అధికారులకు సమాచారం



2లో..

## గంజాయి, మతుపదార్థాలను తరిమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి



16లో..

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: గంజాయి, మతుపదార్థాలను తరమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని,పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మేరిటేషన్ లాంటివి అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పద్మనాయక ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై ,గంజాయి లాంటి మత్తు పదార్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన

## 21 నుండి 23 వరకు గ్రామసభలు

జూలపల్లి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలకు గ్రామాల వారిగా 21 నుండి 23 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పద్మజ తెలిపారు.21న నాగులపల్లి,చీమలపేట, తేలుకుంట, అబ్బాపూర్,కాచాపూర్,22న వడుకపూర్,కీచులాటపల్లి,బాలరాజ్ పల్లి,కుమ్మరికుంట,వెంకట్రావుపల్లి,23న పెద్దాపూర్,కోనరావుపేట, జూల పల్లిలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

## నాగులపల్లి లో ఉచిత పశువైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:

కృతిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులో ఉందని,రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను పెంచాలని డివిహెచ్ఓ డాక్టర్ శంకర్ అన్నారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో జూలపల్లి మండలం లోని నాగలపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం,గర్భకోశ వ్యాధి, చూడి పరీక్ష శిబిరం దూడల పరిశీలన నిర్వహించి నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ వల్లే మేలు జాతి ఆడదూడలు జన్మిస్తాయని పాడి రైతులు కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని పశు వైద్యులు సూచించారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా సూపర్ వైజర్ రాఘవ రైతులుకు కృత్రిమ గర్భధారణ పై అవగాహన కల్పించారు.కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి పేరుగుతుందని, మేలుజాతి దూడలు జన్మిస్తాయని తెలిపారు. గోపాలమిత్ర ద్వారా 90 ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని దాని విలువ 675 రూపాయలు,కాని పాడి రైతులకు సబ్సిడీపై 250 రూపాయలకే,ముర్రా,సాహివాల్,గిర్,హెచ్. ఎఫ్,జేర్సీ జాతులు అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్కువ పాలు ఇచ్చే ( గేదే) రెటింగుల నర్స య్య,(ఆవు)గోసుకుల రామచంద్రం,లను గుర్తించి పెద్దపల్లి డివిహెచ్ఓ డాక్టర్ శంకర్ ప్రభుత్వ ప్రోత్సా హకంగా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి కరీంనగర్ ఆధ్వర్యంలో వారికి శాలువ తో సన్మానించి పాలక్యానులు అందించడం జరిగింది.శిబిరంలో గర్భకోశం వ్యాధి చికిత్స లు.43, కృత్రిమ గర్భధారణ.6,దూడలకు నట్టల నివారణ మందులు.42, పశువులకు సాధారణ చికిత్స.21 అందించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు యుగేందర్,మంద మల్లేశం,మోహన్ రెడ్డి,పశుసంవర్ధక సిబ్బంది రవి,పాడి రైతులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ బాలికలకు కరాటే శిక్షణ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున మోడల్ స్కూల్ బాలికలకు రాణి రుద్రమదేవి వారి స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలలో కరాటే శిక్షణలు నేర్పిస్తున్నారు.ప్రతిరోజు కరాటే ఒక పీరియడ్ నేర్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. సాదుల్,స్టాప్ కరాటే కోచ్ సంకెళ్ల లక్ష్మీ నరసయ్య ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు బాలికలకు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్పించడం జరుగుతుంది.

## స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

జూలపల్లి,ప్రభాతవార్త:




స్వామి వివేకానంద 162 వ జయంతి వీక్లీ సెలబ్రేషన్ లో భాగంగా సోమవారం రోజున నెహ్రూ యువ కేంద్రం,పెద్దపల్లి జిల్లా, శ్రీ వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ జూలపల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జూలపల్లి లో అవేర్నెస్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ విశ్వ ప్రసాద్,సురేష్,వెంకటేశ్వర్లు,అధ్యాపకులు మోటివేషన్ స్పీకర్ ఆంజనేయులు యువజన వాలంటరీ రేషవేణి మహేష్.ధీరజ్ పాల్గొని,స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాసం ఇవ్వడం జరిగింది.మన దేశానికి వెన్నుముక అయినటువంటి యువత ఎలాంటి చెడు మార్గాలకు వెళ్ళకూడదని యువత అందరూ వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది.

## బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బ్యాంకులు ఏటీఎంల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో సోమవారం బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధి లొ పె 129 బ్యాంకు లు, సుమారు 90 ఎ టి ఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలన ఎ టీ ఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు, ఎ టి ఎం ల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.బ్యాంక్, ఎ టి ఎం ల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు.సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా డి వి ఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డి వి ఆర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు.ఏ టి ఎం లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్‌లైన్ మరియు పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ఈ సమావేశం లో డిఎస్పీ రఘు చందర్ ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల బీజేపీ నాయకులు సిపెల్లి రవి తల్లి ఇటీవల కాలంలో మరణించగా వారి నివాసం కల్లూర్ గ్రామంలో సిపెల్లి రవి ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట. మాజీ సర్పంచ్ రాధకిషన్ , మాజీ కౌన్సిలర్ పులి రాము , గోపి తదితర నాయకులు అన్నారు

## కొందరికే కొత్త కార్డులు

(మొదటి పేజీ తరువాయి..)

స్వీకరించిన ధరఖాస్తులతో పాటు రేషన్‌కార్డులు లేని లబ్ధిదారులు చేసుకున్న ధరఖాస్తులను ప్రస్తుతం గ్రామాల్లో వెల్లడించిన జాబితాలతో పాటు వాటిని పరిగణలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి రేషన్‌కార్డు మంజూరు జాబితాలో ఏ మేరకు చోటు కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

## చిరుత దాడిలో పేయ్యదూడ మృతి

(మొదటి పేజీ తరువాయి..)

అందజేశారు. విషయం తెలుసుకున్న బీట్ అధికారి రమేష్, డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చిరుత సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. అక్కడే పేయ్యదూడ దూడకు పోస్టుమార్టం నిర్వహించారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలి ఫారెస్ట్ రేంజ్ అధికారి కల్పనా దేవిచిరుత సంచారంతో రాత్రి సమయాల్లో వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి కల్పనా దేవి అన్నారు. చిరుత దాడిలో పేయ్యదూడ దూడ మృతి చెందిన సంఘటనపై గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయదారులు తమ తమ పశువులను రాత్రి వేళలో వ్యవసాయ బావుల వద్ద కట్టెయ్యకుండా కొద్ది రోజులు ఇంటి వద్దనే కట్టేసే విధంగా జాగ్రత్తపడాలని సూచించారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు చీకటి పడే వరకు ఉండకుండా ముందుగానే ఇంటికి చేరుకోవాలని కోరారు. చిరుత సంచారంతో ప్రజలు రైతులు ఎలాంటి భయాందోళన చెందవద్దని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి, బీట్ అధికారి రమేష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ సిబ్బంది రీలే నిరాహార దీ క్ష

జగిత్యాల్ టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ సిబ్బంది రెగ్యులరైజేషన్ కోసం స్థానిక సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్ష. ఈ విషయాన్ని పురస్కరించుకొని విద్యుత్ శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ మేము తెలంగాణ విద్యుత్ సంస్థలో గత 18 సంవత్సరాల పైబడి విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులమైన మమ్ములను పర్మినెంట్ చేస్తామని ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ హామీని వారు విస్మరించిన సమయంలో విద్యుత్ సంస్థలోని కార్మిక సంఘాలు కాంట్రాక్ట్ కార్మికులమైన మేము 2016 సంవత్సరంలో ఉద్యమం చేయగా మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ మమ్ములను పర్మినెంట్ చేస్తామని చెప్పి 2017 వ సంవత్సరం జులై 28వ రోజున ట్రేడ్ యూనియన్స్ మరియు విద్యుత్ సంస్థ కలిసి 12(3) ఆఫ్ ద ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టివ్ 1947 ప్రకారం అగ్రిమెంట్ చేసుకుని తేదీ 2017 సంవత్సరం జూలై 29 రోజున మమ్ములను విలీనం చేస్తూ మాకు ఆర్డర్ ఇచ్చినారు.

మాకు రిటర్మెంట్ అయితే సర్వీస్ లేదు గ్రాడ్యూటీ లేదు, కాలి చేతులతో కాలుతున్న కడుపులతో రిటైర్ అవుతున్న కార్మికులము మేము రిటైర్ అయిన మరుసటి రోజు నుండి ఉపాధి లేక కుటుంబ పోషణకు అడ్డా కూలీల మారుతున్న మా ఆర్టిజన్ కార్మికులము మేము మా ఉద్యోగులకు స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్ ప్రకారం గ్రేడ్ మార్చడం వలన ఆవరేజ్ గా మూడు వేల రూపాయల నుండి 5000 వరకు పెరుగు జీతం పెరుగుతుంది అనగా 20వేల మందికి నెలకు 10 కోట్ల మేర డిపార్ట్మెంట్ పైన, ప్రభుత్వం పైన ఆర్థిక భారం పడుతుంది కానీ మేము పర్మినెంట్ ఉద్యోగులము కాము మమ్ములను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇచ్చినట్లయితే ప్రస్తుతం తీసుకుంటున్న జీతభత్యాలు మాత్రమే తీసుకుంటాం ప్రభుత్వ ఉద్యోగులమవుతాం మేము పర్మనెంట్ అవ్వడం కోసం ప్రభుత్వం పైన ఆర్థిక భారం తగ్గించడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అని అన్నారు. అంతేకాకుండా మాకు విద్యార్థుల అర్హతలను బట్టి రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మరియు సబార్డినెంట్ సర్వీస్ రూల్స్ 1996 తెలంగాణ అడాప్షన్ ఆర్డర్ 2016 ఇష్యూడ్ ఆన్ జీవో ఎంఎస్ నెంబర్ 196 డిపార్ట్మెంట్ తేదీ 28 మే 2016ను ఉపయోగించి ఒక సర్వీస్ రూల్స్ నుండి మరొక సర్వీస్ రూల్స్ కి సర్వీస్ మార్పుతో నియామకం చేయుటకు అపాయింట్మెంట్ బై ట్రాన్స్ఫర్ అను చట్టం ఉపయోగించి మరియు జెన్కో లోని జీవో నెంబర్ 308/ పిజియన్ హెచ్ ఆర్2007 అను జీవో ప్రకారం విద్యుత్ ఒక సర్వీస్ రూల్ లో ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన వారిని అపాయింట్మెంట్ బై ట్రాన్స్ఫర్ అను జీవోను ఉపయోగించి మమ్ములను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇప్పించగలరని అంతేకాకుండా మీరు మరియు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి చేసిన పాదయాత్రలో పాదయాత్రలో మేము. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిజన్ కార్మికుల పూర్తిస్థాయి పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చినారు. ఈ రిలే నిరాహార దీక్షల విద్యుత్ శాఖ కార్మికులు 150 నుండి 200 మంది వరకు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణ 14 వార్డు లో సోమవారం 60 లక్షలతో,15 వ వార్డు లో 20 లక్షలతో,31 వార్డులలో 20 లక్షల నిధులతో మొత్తంగా 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,14 వ వార్డులో ఎస్సి కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.....జగిత్యాల పట్టణం లో ప్రజలకు అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది.జగిత్యాల పట్టణం లో ఎక్కడ చూసినా 70 కోట్ల తో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.దళితుల అభ్యున్నతికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.అభివృద్ధి నిరంతర ప్రక్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి లో రాష్ట్రంలోనే ముందువరుసలో ఉంచుతా.. పోచమ్మవాడ కు వాటర్ ట్యాంక్ కూడా మంజూరు అయిందని,పనుల ప్రారంభానికి అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖానాలు మంజూరు అయ్యాయి.ఎస్సీ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో 240 సీట్లు అందుబాటులోకి తీసుకోవచ్చాజగిత్యాల లో రాష్ట్రం లో రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి ఎస్సీ స్టడీ సర్కిల్ బీట్ బజార్ లో ఏర్పాటు ..రాజకీయాలు ఎన్నికల వరకే అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని,ప్రశ్నించడం కాదని ప్రజలకు పని చేయడం ముఖ్యం అని అన్నారు.బీద మధ్యతరగతి అర్హులైన ప్రజలకు డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు కృషి చేస్తా...రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అసత్య ఆరోపణలు నమ్మవద్దని ప్రజలను కోరారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు కూతురు పద్మ (శేఖర్),తోట మల్లికార్జున్, ఆజార్,బాలే శంకర్, ఏ ఈ శరణ్,కౌన్సిలర్ లు నాయకులు,ఆయా వార్డు ప్రజలు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబాలలో నిషేధిత గుట్కా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని రెండు దుకాణాలలో రూ. 8,180 విలువైన నిషేధిత గుట్కా, మసాలాలను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు కమలాపూర్ పోలీసులు అంబాల గ్రామంలోని పఠాన్ బడే సాబ్ తండ్రి ఇమామ్, దొడ్డిపాటి పోషయ్య తండ్రి సాయిలు అను వారు ప్రభుత్వ నిషేధిత గుట్కా పాన్ మసాలాలనూ వారి షాప్ నందు కల్గి ఉండగా, వాటిని సీజ్ చేసి వారిని పట్టుకోవడం జరిగింది. పఠాన్ బడే సాబ్ దుకాణంలో రూ. 4,175 విలువైన గుట్కా, దొడ్డి పోశయ్య దుకాణంలో 4,005 రూపాయల విలువైన గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమానులు పఠాన్ బడే సాబ్, దొడ్డి పోశయ్యలను అరెస్టు చేసి వారిపై రెండు కేసులు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపాడు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన రూరల్ ఎస్సై

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట హై స్కూల్ విద్యార్థుల లతో రూరల్ ఎస్సై మారుతి ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎస్ ఐ మారుతి మాట్లాడుతూ విద్యార్థుల కు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలి అనే ఉద్దేశ్యం తో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.,మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దని వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ మండల ఎం ఈ వో కిషన్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుండగులను శిక్షించాలని నల్ల బ్యాడ్జీలతో టీచర్ల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై జరిగిన దాడిని నిరసిస్తూ గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారము నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తులు డిసెంబర్ 21న పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా ప్రధానోపాధ్యాయులపై మూకదాడికి పాల్పడ్డారని అన్నారు. జరిగిన సంఘటనపై తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు దాడిని తీవ్రంగా ఖండించినట్లు వివరించారు. దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరుకావాలని పిలుపునివ్వగా నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో పే దూడ మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చిరుత దాడిలో పేదూడ మృతి చెందిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన రాస మల్ల రాజు తన పే దూడను చింతలచెరువు సమీపంలోని వ్యవసాయ పాకలో కట్టేసి తెల్లవారి వెళ్లి చూసేసరికి పే దూడ మృతి చెందింది. అక్కడ చిరుత సంచరించిన ఆనవాళ్లు ఉండడంతో తక్షణం అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న బీట్ అధికారి రమేష్, డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చిరుత సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. అక్కడే పే దూడకు పోస్టుమార్టం నిర్వహించారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలి ఫారెస్ట్ రేంజ్ అధికారి కల్పనా దేవిచిరుత సంచారంతో రాత్రి సమయాల్లో వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి కల్పనా దేవి అన్నారు. చిరుత దాడిలో పే దూడ మృతి చెందిన సంఘటనపై గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయదారులు తమ తమ పశువులను రాత్రి వేళలో వ్యవసాయ బావుల వద్ద కట్టెయ్యకుండా కొద్ది రోజులు ఇంటి వద్దనే కట్టేసే విధంగా జాగ్రత్తపడాలని సూచించారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు చీకటి పడే వరకు ఉండకుండా ముందుగానే ఇంటికి చేరుకోవాలని కోరారు. చిరుత సంచారంతో ప్రజలు రైతులు ఎలాంటి భయాందోళన చెందవద్దని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి, బీట్ అధికారి రమేష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లన్న పట్నాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్

తంగళ్ళపల్లి,జనవరి 20,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ స్వగృహంలో జరిగిన మల్లన్న పట్నాల పండుగ మహోత్సవంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ,కేడీసీసీబీ చైర్మన్ కొం డూరి రవీందర్ రావు లు పాల్గొని మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.మాజీ ఎంపీ వినోద్ వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు అగ్గి రాములు,బొల్లి రామ్మోహన్, రాఘవరెడ్డి,విజేందర్ రెడ్డి,మాట్ల మధు, రవి,సందీప్, రేణుక,సంపత్, శ్రీనాథ్,దేవయ్య లు తదితరులు ఉన్నారు..

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన పాత అరుణ్ కుమార్ తరలిస్తున్న అక్రమ పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ సోమవారం పేర్కొన్నారు . వైశ్య కులానికి చెందిన అరుణ్ కుమార్ దాదాపు రెండు వారాల క్రితం గ్రామములో ప్రజల వద్ద కొనుగోలు చేసి తరలిస్తుండగా 1క్వింటాలు 50 కేజీల బియ్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. అరుణ్ కుమార్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎసై పేర్కొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తి రిమాండ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన వివాహిత పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ సోమవారం పేర్కొన్నారు.బోయినపల్లి మండలం లోని కోదురుపాక గ్రామానికి చెందిన కత్తెరపాక దిలీప్ అనే వ్యక్తి లైంగికంగా వేదిస్తూ మరియు వెంబడించే వాడని వివాహిత రెండు వారాల క్రితం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అప్పటి నుండి తప్పించుకొని తిరుగుతూ ఉండగా అతన్ని సోమవారం పట్టుకొని రిమాండ్ కు తరలించామన్నారు . దిలీప్ పై గతములోనే బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు మరియు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు అయి నట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం గోధూర్ గ్రామానికి చెందిన రెబ్బసి శాంత అను ఆమె గత మూడు నెలల క్రితం మరణించగా తన భర్త అయిన రెబ్బసి ఆశన్న 72 అను అతను తన భార్యను గుర్తు చేసుకుంటూ ఎప్పుడూ బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో సోమవారం ఆశన్న ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి మంచంపై పడి ఉండగా తన కుమారుడు పనులు ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో మంచం పై పడి ఉన్న తండ్రిని చూసి వెంటనే తన తమ్ముడు శాంతి కుమారు సహాయంతో చికిత్స నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ మధ్యాహ్నం తన తండ్రి మరణించాడని కుమారుడైన రెబ్బస్ రాజు ఫిర్యాదు మేరకు ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

చేసిన అప్పుల తీర్చే దారి లేక రైతు మనస్తాపన చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పిట్ల లింగన్న తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగాలేనందును చికిత్స కోసం చేసిన అప్పు కొంత కాగా, చేసిన వ్యవసాయం లాభసాటిగా లేనందున పంట సాగుకు కోసం కూడ కొంత అప్పు చేయవలసి పరిస్థితి వచ్చింది. దీంతో లింగన్న 41 అను అతడు చేసిన అప్పులు ఎలా తీర్చాలి అంటూ తరచూ బాధపడుతుండేవాడు. అదే క్రమంలో మద్యం కు కూడా బానిసై అప్పుల గురించి భార్యతో చర్చించే వాడు. ఈనెల 14న మనస్తాపం చెంది లింగన్న మధ్యాహ్నం సమయంలో పసుపు తోటలోకి పని ఉందని వెళ్లి రాత్రి ఎంత సేపైనా ఇంటికి రాకపోయేసరికి వెళ్లి అక్కడ వెతకగా ఈనెల 15 నా ఉదయం 4 గంటల సమయంలో మా తోటలో నా భర్త గుర్తుతెలియని క్రిమిసంహారమందు తాగి పడిపోయి ఉన్నట్లుగా గుర్తించి వెంటనే మెట్ పల్లి ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించి చికిత్స చేస్తుండగా సోమవారం ఉదయం మరణించినట్లు వైద్యులు దృవీకరించారు. పిట్ల లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

## అనారోగ్యంతో టెన్త్ విద్యార్థిని మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పల్లె సంజన అనే విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరినా అంజుమ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంజన తల్లిదండ్రులు పల్లె శ్రీనివాస్, స్వప్న కూలి నాలి చేసుకుంటూ కొత్తపల్లిలో జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు కాగా సంజన మొదటి సంతానం. గత పదిహేను రోజులుగా అనారోగ్యం వలన వైద్య చికిత్సలు పొందుతూ తీవ్ర అనారోగ్యానికి గురై ఈనెల 19న హన్మకొండలోని ఆసుపత్రిలో మరణించిందని, వారి కుటుంబ సభ్యులకు పాఠశాల తరుపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పాఠశాల ప్రార్థన సమయంలో సంజన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషముల పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మౌనం పాటించారు.

# పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

**పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కేంద్రప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను,ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని,పాత పెన్షన్ పథకం పునరుద్దరించాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండల శాఖల పెన్షనర్స్ అసోసియేషన్ ల ప్రతినిధులు కోరుట్ల డివిజన్ ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ లకు పెన్షనర్ల పోస్ట్ కార్డులపై వినతులు రాసి ఆ కార్డులను ప్రదర్శిస్తూ ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రిని,కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటెడి రాజ్ మోహన్,కోశాధికారి నల్లాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, నాయకులు చిలుక గంగారాం, టి.స్వామి, రాజేశ్వర్,లక్ష్మి కాంతం, మల్లయ్య,గోపాల్ ,శ్రీరాములు, సావిత్రి, నారాయణ,, కోరుట్ల,మేడి పల్లి, కథలాపూర్ మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలోని ఆకునూరి శంకర్, మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన బాదావత్ రాజు అనే యువకుడు గత కొన్ని రోజులుగా రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సోమవారం వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదం వినోద్, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, మన్నెగూడెం మాజీ సర్పంచ్ తెలు నరేష్, భీమారం మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు చెక్కపల్లి సంజీవ్, చెక్కపల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, పెద్దిరెడ్డి స్వామి, గడ్డం జలంధర్ రెడ్డి, కొత్తపెల్లి అజయ్, భూరం అరుణ్ మరియు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బీనవేని ముఖేష్ యాదవ్ గారు జగిత్యాల జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేష్ యాదవ్ గారు మాట్లాడుతూ మాదం వినోద్ యాదవ్ గారు మునుముందు పై స్థాయికి వెళ్లి మంచి పదవులు చేపట్టాలని మా ఇలవేల్పు కొమురెల్లి మల్లన్న స్వామిని పెద్దాపూర్ మల్లన్న స్వామిని మా యాదవ యూత్ సభ్యులు అందరూ ఆ దేవుని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బీ నవేని రాజు యాదవ్, మహేష్, బీనవేని రంజిత్ యాదవ్, రమేష్ యాదవ్ ఆది లక్ష్మణ్ . బీ నవేని రమేష్ యాదవ్, బీ నవేని రాజు యాదవ్, జెల్ల పెల్లి మధు యాదవ్ . బీ నవేని భూమయ్య, బీన వే ని శేఖర్, బీన వేని మహేష్,బీన వే ని రాజేందర్, .బండ గంగా రాజం, భూమయ్య, బీన వేని రాజమల్లు, జల్లపే ల్లి మల్లేశంలు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారనేదే ముఖ్యమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీల కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీసు అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెరగడంతోపాటు పని ఒత్తిళ్లను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఏసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, ఫిజికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్, జోన్ పరిధిలోని లాంగ్ టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## నూతన మీసేవ కేంద్రం ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని సోమవారం ఉమ్మడి మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో మీ సేవా కేంద్రం ఏర్పడడంతో మండలంలోని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదం వినోద్, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, మన్నెగూడెం మాజీ సర్పంచ్ తెలు నరేష్, భీమారం మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు చెక్కపల్లి సంజీవ్, చెక్కపల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, పెద్దిరెడ్డి స్వామి, గడ్డం జలంధర్ రెడ్డి, కొత్తపెల్లి అజయ్, భూరం అరుణ్ మరియు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండలానికి సంబంధించిన రూ.26 లక్షల మూడు వేల పదహారు విలువగల 26 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, కోరుట్ల పట్టణ, మండలానికి సంబంధించిన 4 లక్షల 55వేల విలువగల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కోరుట్ల పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి నాయకులు గుడ్ల మనోహర్ తల్లి గుడ్ల అన్నపూర్ణ ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

భీమారం, ప్రభాతవార్త:



సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రానికి చెందిన సుంకాపక అర్జవ్వ, బక్కురి బోర్రయ్య కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యం అందజేశారు. వారి వెంట మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, తెలు నరేష్, చెక్కపల్లి సంజీవ్, చెక్కపల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, ఉత్కం శంకర్ గౌడ్, పెద్దిరెడ్డి స్వామి, గడ్డం జలంధర్ రెడ్డి, కొత్తపెల్లి అజయ్, భూరం అరుణ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారు చేసేందుకు కుటీల ప్రయత్నాలు

**- టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మిక చట్టాలను రూపొందించి కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుటీల ప్రయత్నాలను కొనసాగిస్తున్నదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ అన్నారు. గోదావరిఖనిలోని కార్యాలయంలో టియుసిఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి కొనసాగిస్తుందని అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి నిర్బంధంగా అమలుకు పూనుకుంటుందని అన్నారు. ఈ విధానాలను కార్మిక వర్గం వ్యతిరేకించకపోతే పెను ప్రమాదం తప్పదని, కార్మిక వర్గం ఐక్యంగా లేబర్ చట్టాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం దొడ్డి దారిన నూతన కార్మిక చట్టాలను అమలు చేసేందుకు తెగ ఉత్సాహాన్ని చూపుతున్నదని అన్నారు. సమావేశంలో నాయకులు ఆదెపు శంకర్, గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, మారుతి, రాములు, కలవల రాయమల్లు తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాద నివారణలో అందరూ భాగస్వాములు కావాలి

**-స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి**

**-ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారురోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్‌నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా లో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నరు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సంధర్భంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సు లపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, డి టి ఓ శ్రీనివాస్, ఆర్ ఐ వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు,పోలీస్ సిబ్బంది , స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు.



అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావే శంలో అడిషనల్ డీశీ భీమ్ రావ్, జగిత్యాల ఆర్.డి.వో మధు సూదన్, డి.ఆర్.డి.వో రఘు వరణ్, ఏ.వో హన్మంత రావు మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుని కుటుంబానికి పరామర్శ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల బీజేపీ నాయకులు సిపెల్లి రవి తల్లి ఇటీవల కాలంలో మరణించగా, విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత సురేశ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు లు పరామర్శించారు. సీపెల్లి రవీందర్ స్వగ్రామైన కోరుట్ల మండలంలోని కల్లూర్ గ్రామంలో సిపెల్లి రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట. మాజీ సర్పంచ్ రాధకిషన్, మాజీ కౌన్సిలర్ పులి రాము, గోపి అన్నారు

# వృద్ధుల మధ్య విద్యార్థినీ పుట్టినరోజు వేడుకలు

**వృద్ధులకు అన్నదానం,పండ్లు పంపిణీ**

**తంగళ్ళపల్లి,జనవరి 20,ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బొల్లబోయిన మల్లేశం సుమలత ల కూతురు ఆర్తి అనే విద్యార్థిని బర్త్డేవేడుకలను వృద్ధుల మధ్య ఘనంగా జరుపుకుంది.ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేసింది.వృద్దులు విద్యార్థిని ఆర్తి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్తి తల్లిదండ్రులు,స్నేహితులు, వృద్ధులు తదితరులున్నారు..

# తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి తిమ్మాపూర్ గ్రామం రఘురాముల కోట గ్రామం రెండు గ్రామాలకు ఒకే గ్రామ పంచాయతీ గా ఉన్నాయని తిమ్మాపూర్ గ్రామంలో 600 వరకు ఒక ఎస్సీ జనాభా మాత్రమే ఉందని అందువలన ప్రజల ఆకాంక్ష మేరకు తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తిమ్మాపూర్ గ్రామ ప్రజలు అందజేశారు.

# మూఢ నమ్మకాలపై పోలీసుల అవగాహన

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని తిప్పాపూర్ గ్రామములో మూఢ నమ్మకాలపై పోలీసులు సోమవారం రాత్రి అవగాహన కల్పించారు . జిల్లా ఎస్పీ సూచనల మేరకు తిప్పాపూర్ గ్రామం లో మీ కోసం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు, గంజాయి మీద యువత కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎసై శ్రీకాంత్ గౌడ్ , విపివో శ్రీకాంత్ సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు .

# జగిత్యాల వార్త



# లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలులో భాగంగా ఈనెల 21 అనగా ఈరోజు నుండి 24వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామసభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్టు ఎంపీడీవో లచ్చాలు తెలియజేశారు. 21వ తేదీ అనగా ఈరోజు తుంగూరు ,చర్ల పెల్లి, చిత్రవేని గూడెంలలో 22వ తేది కండ్ల పెల్లి ,తల ధర్మారం, రేకులపల్లి, నర్సింహుల పల్లె, బీర్పూర్ లలో 23 వ తేదీ మంగేళ కమునురు ,కొల్వాయి , కందేన కుంట,24 వ తేదిన చిన్న కొల్వాయి, కోమన్ పల్లి, రంగసాగర్ గ్రామాలలో గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని లబ్ధిదారులను గ్రామ సభలోనే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

# రెండు లక్షల యాభైవేల ఎల్వోసీ అందజేసిన శాసనసభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి హర్షిత కడుపులో ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్తితి లేక ఇబ్బందితో బాధపడుతుండగా గ్రామంలో స్థానిక నాయకులు వారి కుటుంబ ఆర్థిక సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయలు విలువగల ఎల్ఓసి నీ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది వెంట నాయకులు దుమాల రాజకుమార్ పేట భాస్కర్ దూడ వెంకటేశ్ రాజేశం పవన్ ఎల్ శెట్టి గంగారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు

# దుబ్బ రాజన్న హుండీ లెక్కింపు

**- ఆదాయం 7,79,255**

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో పెంబట్ల కోనాపూర్ గ్రామం లోని దుబ్బరాజేశ్వర స్వామి దేవ స్థానము సంబంధించి సోమ వారం హుండీ లెక్కింపు చేయాగా .. 7,79,255=00 వచ్చినవి. మహాశివరాత్రి జాతర సందర్భంగా లోయేస్ట్ కొటేషన్లను ఆహ్వానించగా 1) రంగులు సున్నాలు వేయుటకు ..1,24,000/, 2) చలువపందిర్లు క్యూ లైన్లు వేయుటకు ..98,000/, 3) టెంట్ హౌస్ సామాగ్రి సప్లై చేయుటకు..58,000/, 4)పూల అలంకరణ గురించి ..74,340/, 5) కిరాణా సప్లై గురించి ..10,106/ లోయెస్ట్ కొటేషన్లు వచ్చినట్లు . లైటింగ్, మెస్ నిర్వహణ వాయిదా పడినట్లు . కొబ్బరికాయలు బెల్లము పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు వేళము సరైన పాట రానందున, పూలు పూలదండలు అమ్ముకొనుహక్కు వేలం,ఆట బొమ్మల అమ్ముకును హక్కు వేలము, పాదరక్షలు భద్రపరచు హక్కువేలము ఎవరు డిపాజిట్ పెట్టనందున వాయిదా వేసినట్లు ఆలయ అధికారులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్ సుజాత, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య, కార్యనిర్వహణాధికారి వి.అనూష, మాజీ ధర్మకర్తలు, పెంబట్ల గ్రామ వీడిసి సభ్యులు, గ్రామ పెద్దలు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణ, మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ సంబంధించి 12 చెక్కులను పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో, పట్టణంలో నిర్వహించనున్న సంక్షేమ పథకాల గ్రామసభల్లో ఆయా సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి,ఆర్ఐలు కట్ట ఉమేష్, ఎర్ర కాంతయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి , నాయకులు డాకురి వెంకటేష్, పీసు తిరుపతి , ఆరేళ్ల రాజగౌడ్ ఒజ్జెల శ్రీనివాస్ , శ్రీనివాస్ గౌడ్ ,ఆనంద్, బండ రాజెందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎస్ఐ అనిల్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ప్రైవేట్ స్కూల్ బస్సులను ఎస్ఐ అనిల్ సోమవారం తనిఖీ చేశారు. ప్రైవేట్ స్కూల్ బస్సుల పత్రాలను, ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్, సేఫ్టీ ఎక్విప్మెంట్ లను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద ప్రైవేట్ బస్సులను తనిఖీ చేసి పంపి వేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి విలేకర్ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నిజమైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ మంగళవారం నుండి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ గ్రామసభలను విజయవంతం చేస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌక్నర్య కలుగకుండా టెంట్లు, మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చని ప్రజలు ఎవ్వరు అధైర్య పడొద్దు అని ప్రజలను లింగారెడ్డి కోరారు.

## 21 నుండి 23 వరకు గ్రామసభలు

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల జారీ అర్హుల జాబితా కోసం 21 నుండి 23 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ వకీల్ తెలిపారు దరఖాస్తు చేసుకునే వారు గ్రామసభల్లో తీసుకోవచ్చని తెలిపారు.

## ఓపెన్ చదరంగం పోటీల్లో విశాల్ ప్రతిభ

ప్రభాతవార్త ఎలిగేడు:



జనవరి 19న ఆంధ్ర ప్రదేశ్లోని కర్నూలు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియా ఓపెన్ చదరంగం పోటీల్లో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ ఓపెన్ విభాగంలో ఏడు రౌండ్లకు ఐదు రౌండ్లు గెలిచి ప్రతిభ చూపాడు విశాల్ ప్రతిభ చూసిన ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి సత్యనారాయణ అభినందించి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం మెడల్ అందించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ నందకిషోర్ వెంకటగిరి సీనియర్ కోచ్ విజయ్ కుమార్లు పాల్గొన్నారు

## వీధి కుక్కల దాడి

### కరీంనగర్‌కు తరలింపు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం గూడెం గ్రామంలో వీధి కుక్కల దాడి ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి చెందిన చిలుక అనూష అశోక్ దంపతుల కుమారుడు రియాన్ష్ (4 సం ) ఇంటి ముందు ఆడు కుంటున్న సమయంలో వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడు పై దాడి చేయడం తో ముఖంపై తీవ్ర గాయాలైన బాలుడు అపస్మారక స్థితికి వెళ్లడంతో హుటాహుటిన కరీంనగర్ లోని శివకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారని బాలుడి ముఖంపై 32 కుట్లు పడ్డాయని , ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని చికిత్స చేసిన డాక్టర్ అశోక్ రెడ్డి తెలిపారని చికిత్స కోసం ఇప్పటికి 1,50,000 రూపాయలు ఖర్చు అయ్యిందని రెక్కాడితే తే గాని డొక్కాడని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు గ్రామంలో ఇంతకముందు కూడా నలుగురు చిన్నారులను ఇలాగే వీధి కుక్కల దాడిలో గాయపడ్డారని వీధి కుక్కల నిర్మూలనకు వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు

## ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఎస్సీ ఎస్టీ చైర్మన్ వినతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోశిక రాజేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ భూమి అక్రమనకు గురవు తున్నదని అర్ధనగ్న ప్రదర్శన చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుర్తించిన 18 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని సోమవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకయ్యకు వినతి పత్రం అందజేయడంతో వారు సాను కూలంగా స్పందించారని గోషిక రాజేశం తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో శివాలయం యూత్ ఆధ్వర్యంలో మూడు మండలాల క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించగా సోమవారం ఈ క్రికెట్ టోర్నమెంట్ను టాస్ వేసి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఐకమత్యంగా ఉండడమే కాకుండా శారీరకంగా మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతుందని వారన్నారు అనంతరం క్రికెట్ ప్లేయర్లను పరిచయం చేసుకున్నాడు ఈరోజు క్రికెట్ ఆడిన భీమరపల్లి ,శివాలయం యూత్ టీములు పోటీ పడగా భీమదేవరపల్లి టీం గెలుపొందింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోడ కుంట శంకర్ గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి పల్కాపాటి రాజేష్ కుమార్,నాయకులు మ్మునిజాల మధు చింతల పరశురాం మార్క క్రాంతి మండల శ్రీను శివాలయం యూత్ సభ్యులు అమడగొని అజయ్ మార్కా చందు భూసారపు రాకేష్ సాగర్ మారుతి అనుదీప్ సాయి మధు కుమార్ కుమారస్వామి విష్ణు తదితర యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

కథలాపూర్ ప్రభాతవార్త:



ప్రస్తుతం వస్తున్న రేషన్ కార్డ్ లిస్టులలో పేరు లేని వారు కంగారు పడవలసిన అవసరం లేదు అని, కథలాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్ అన్నారు ఈ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం తెలిపిన విషయాన్ని ఆయన మరోసారి గుర్తుకు చేశారు,కాబట్టి ప్రజలు కంగారు పడవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.రేపటినుండి 21/01/2025 నుండి 24012025 వరకు అధికారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా మన కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైతే అర్హత కలిగి రేషన్ కార్డులు రానివారు ఈ గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి పులి హరిప్రసాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రెహన్ యూత్ కాంగ్రెస్ నాయకులు ముదం శేఖర్ అంగ మహేశ మొరం గంగారెడ్డి పాలనవిన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టగా..నేటి నుంచి జరిగే గ్రామసభల్లో కాంగ్రెస్ నాయకులు తప్పకుండా పాల్గొని ప్రజలకు సహాయకారిగా నిలవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన లో కోరారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, ప్రాధాన్యతనిస్తూ గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది కావునఅధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయం చేసుకుంటూ గ్రామసభలను విజయవంతం చేయాలని అన్నారు.ప్రజలు ఎవ్వరు కూడా అపోహలను,బిఆర్ఎస్ పార్టీ చేసే అసత్యాలను నమ్మవద్దు అని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చని,ప్రజలు ఎవ్వరు అధైర్య పడొద్దు అని పేర్కొన్నారు.

## మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు చెల్లించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన కార్మికులకు మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు చెల్లించాలని మండల గౌరవాధ్యక్షుడు హన్మంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి గుడ్డుకు ప్రభుత్వం ఐదు రూపాయలు చెల్లిస్తుందని మార్కెట్లో 8 రూపాయలు ఉందని, ప్రతి విద్యార్థికి రూపాయలు 25 అదనంగా చెల్లించాలన్నారు. కార్మికులను తొలగించకుండా ప్రభుత్వం జీవో జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రములో విజయ లక్ష్మి, గంగమ్మ, లావణ్యలతో జగన్, లక్ష్మీరాజం, నర్సు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

**- 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్లు అందచేత**

**- ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్స్ అందజేత**

**- టెస్కో జీఎం అశోక్ రావు**

రాజన్న సిరిసిల్ల బ్యూరో,
జనవరి 20, ప్రభాతవార్త :

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నదని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల ఆర్డర్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా టెస్కో జీఎం అశోక్ రావు మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ముందుగా ఒక చీరను ( అందరికీ ఒకే రంగు చీర) ఆర్డర్స్ దాదాపు 4.24 కోట్ల మీటర్లు అందజేసినట్లు వెల్లడించారు. ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ. 500 కోట్ల బకాయిలు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్లు ఆర్డర్స్ ఇచ్చామని వెల్లడించారు. ఆర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీకి ప్రత్యేక కృతజ్ఞతలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్, టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలి

సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి
ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రత ,ట్రాఫిక్ నియమాలు పాటించాలని రూరల్ సీఐ మొగిలి పేర్కొన్నారు .రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు మండల పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు . వివేకానంద చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు .అతి వేగంగా మరియు మద్యం సేవించి వాహనం నడపకూ డదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు . ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు . ప్రమాదాలు జరగడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతారని పేర్కొన్నారు .ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు .అదే విదంగా పోలీస్ అక్క కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .పోలీస్ మహిళా సిబ్బంది ప్రవళిక ,అనిత మాట్లాడుతూ బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మరియు పోలీస్ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు .

# ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై దాడి చేసిన వారిని శిక్షించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలిపారు. డిసెంబర్ 21న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు . ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఇంతవరకు దుండగులను అరెస్టు చేయలేదని,ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు . పాఠశాలలను కుల , మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు గ్రామ ప్రజలు చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పెద్దలింగాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడవద్దు

**మాజీ ఎంపీ వినోద్**

తంగళ్ళపల్లి,జనవరి 20,ప్రభాతవార్త:



కరీంనగర్ మాజీ ఎంపీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య,ఫ్యాక్స్ చైర్మన్ లు బండి దేవదాస్,కోడూరు భాస్కర్ లను తంగళ్ళపల్లి లో కోడి అంతయ్య నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడువద్దని,బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్,అగ్గి రాములు,నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బండి జగన్,పవన్,రవీందర్రావు,సందీప్ రావు, కూతురు బాల్రెడ్డి,నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**-సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాల ను జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు . కమర్షియల్ వాహనాలకు ముందు వెనుక వైపులకు రెడియం స్టిక్కర్స్ అంటించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాధికా జైస్వాల్ డ్రైవర్లకు డ్రైవింగ్ లో తీసుకోవలసిన నిబంధనలు తెలిపారు . అధికావేగం వాహనాలు నడపరాదు. సీట్ బెల్ట్ లేకుండా ప్రయానించవద్దని , ద్విచక్ర వాహనాన్ని హెల్మెట్ ధరించాలని నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడిపిన వారికి, కార్ లో ప్రయానించి సీట్ బెల్ట్ ధరించిన వాహన దారులకు స్వీట్స్ మరియు ఒక బహుమతి అందించారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించ కుండా వాహనము నడిపిన వారికీ గులాబీ పువ్వు ఇచ్చి సున్నితంగా మందలించారు. ఈ కార్యక్రమంలో పర్శరాములు , జిల్లా రవాణా శాఖా అధికారి వి. లక్ష్మన్ ,మోటారు వాహన తనిఖీ అధికారి జి వంశీదర్ ,సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజనీదేవి, పృద్విరాజ్ వర్మ కానిస్టేబుల్ రమ్య సౌమ్య , ప్రశాంత్ , హోం గార్డ్ ఎల్లయ్య సిబ్బంది కల్పనా శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త:



జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్దం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని అన్నారు . వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ వేడుకల్లో జాతీయ భావం పెంపోందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి.ఈ.ఓ. ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంశ పత్రాలను ప్రధానం చేయుటకు ఇంతవరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 24 లోగా ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటరెడ్డి, డి.పి.ఆర్.ఓ.వి. శ్రీధర్, కమిషనర్ లావణ్య, డీఈవో జగన్మోహన్ రెడ్డి సిరిసిల్ల తహసిల్దార్ ఉమారాణి, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, ఏ.డి. హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ సాగర్, ఏఆర్.ఆర్.ఐ.లు మధుకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులను నియమించాలి

ప్రభాతవార్త,ఇల్లంతకుంట:



మండలంలోని కిష్టారావుపల్లి, తాల్లల్లపల్లి,బోటిమీదపల్లి, వంతడుపుల, నర్సక్కపేట గ్రామాలలో పూర్తి స్థాయి పంచాయతీ కార్యదర్శులను నియమించాలని బిజెపి జిల్లా నాయకులు బత్తిని స్వామి పేర్కొన్నారు . సోమవారం స్థానిక ఎంపిడివో శశికళకు వినతిపత్రం అందజేశారు . లేకపోవడంతో ప్రజలు తీవ్ర కార్యదర్శులు లేకపోవడముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సూచించారు. ఇంచార్జిలు కాకుండా పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులను నియమించి ప్రజలకు అందు బాటులో ఉండేలా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, ఉపాధ్యక్షులు చిమ్మన గొట్టు శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జి రోడ్ల మధుసూదన్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ సౌకర్యం కల్పించాలని డిఎంకు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగంపేట మీదుగా బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారము సిరిసిల్ల డిఎం ప్రకాష్ రావుకు వినపత్రం అందజేశారు. గతంలో సిరిసిల్ల డిపో నుండి నాగంపేట మీదుగా రామాయంపేట వరకు బస్ సౌకర్యం ఉండేదని అట్టి బస్ ను రద్దు పరచినట్లు వివరించారు. ఇదే బస్ ను పెద్దమ్మ స్టేజి నుండి నాగంపేట మీదుగా నడిపించాలని డిఎం కు అందజేసిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ ఎంపీటీసీ మేర్గు నాగభూషణం, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు యెల్లె బాలకృష్ణ, గద్దల గణేష్, బిట్ల దేవరాజు లు పాల్గొన్నారు.

# సిపిఐ కంచుకోట పునర్వైభవంనకు కృషి చెయ్యాలి

**100 సంవత్సరాల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన రాజకీయ సీపీఐ పార్టీ**

**రానున్న ఎన్నికల్లో అత్యధిక సీట్లతో మండలంలో మళ్ళీ ఎర్రజెండా ఎగురవేయాలి**

**సీపీఐ శ్రేణులకు జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** భారతదేశ గడ్డపై వందేళ్ల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని చిగురుమామిడి మండల కేంద్రం లోని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా,మండల నాయకత్వం నిలిచారు. ర్యాలీ అనంతరం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం నా జన్మ హక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశంలో 530 కి పైగా ఉన్న సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయాలని పోరాటాలు నిర్వహించినదని,వర్గ దోపిడీకి పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరిగెట్టించే పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీ సిపిఐ అని,1925లో ఆవిర్భవించిన సిపిఐ 2025 నాటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ నేపథ్యంలో సంవత్సరం పాటు ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటామని, 100 సంవత్సరాల ఉద్యమాలను పోరాటాలను,విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు వెళ్లాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండలంలో మండల ఆవిర్భావం నుండి కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్నదని, అలాంటి మండలంలో గతంలో మండల పరిషత్ అధ్యక్షులుగా జడ్పిటిసిగా అత్యధిక సర్పంచులుగా ఈ మండలంలో అన్ని గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసింది సిపిఐ ప్రజాప్రతినిధులైనని, తిరిగి మళ్లీ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి మండలాన్ని కైవసం చేసుకుని మండలంలో ఎర్రజెండా ఎగురవేయాలని వెంకటరెడ్డి సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సీపీఐ కి చిగురు మామిడి మండలం గుండెకాయ లాంటిదని అలాంటి మండలంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ మండలంలో అనేకమంది అమరవీరులు ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించిన చరిత్ర ఉందని, అమరవీరుల త్యాగాల ను స్మరించుకుంటూ సిపిఐ ని అన్ని గ్రామాల్లో బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గత వైభవాన్ని తీసుకురావడం కోసం స్థానిక నాయకత్వం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా పార్టీ వైపు నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మీ,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, , ఎలగంధుల రాజయ్య,బోయిని పటేల్,బూడిద సదాశివ,మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ ఆలేటి రాజిరెడ్డి,సీనియర్ నాయకులు గడ్డం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ లు, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శులు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు

## బెల్ట్ షాపులు మూసివేయాలంటూ బీఎస్పీ పార్టీ ధ్వజం



**చిగురుమామిడి , ప్రభాతవార్త:** సోమవారం రోజున చిగురు మామిడి మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావే శంలో పార్టీ నియోజక వర్గ ఇంచార్జి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బెల్టు షాపులు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సార్లు బహిరంగ సభలలో మాట్లాడటం, వారి యొక్క మేనిఫెస్టోలో కూడా తెలపడం జరిగింది. కానీ ఏడాది గడిచినా సీఎం రేవంత్ రెడ్డి వారు ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. బెల్ట్ షాపుల విషయంలో జీవోలు తీయవలసిన అవసరం లేకున్నా ఒక్క మాట ఎక్సైజ్ శాఖకు చెబితే బంద్ అవుతాయి. కానీ ఓట్ల మీద ఉన్న ధ్యాస ప్రజల మీద మహిళల మీద లేదు. పేద మధ్యతరగతి కుటుంబాలు ప్రతి గ్రామంలో ఈ బెల్ట్ షాపుల వల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. విపరీతంగా మద్యం సేవించడం వల్ల కాలేయ వ్యాధులు గుండె వ్యాధులు పక్షవాతంతో ఆసుపత్రులకు వెళ్లడం జరుగు తుంది. చాలామంది మద్యానికి బానిసలై చనిపోతున్నారు. చనిపోయిన కుటుంబాలలోని పిల్లలు విద్యకు దూరం కావడం జరుగుతుంది. పచ్చగా ఉండే పల్లెటూర్లలో బెల్ట్ షాపులు వాళ్ళ కుటుంబాలలో చిచ్చు పెడుతున్నాయి. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వలె కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాది గడిచినా మాట నిలబెట్టుకోలేక పోతుంది. ప్రభుత్వానికి ఆదాయం కావాలని చూస్తుంది కానీ ప్రజల ఆరోగ్యం గురించి ఆరాటం లేదు. హుస్నాబాద్ నియోజకవర్గం లో విచ్చలవిడిగా ఈరోజు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి చిగురుమామిడి మండలంలోని ప్రతి గ్రామం లో బెల్ట్ షాపులు ఉన్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తను ఎమ్మెల్యేగా గెలవగానే బెల్ట్ షాపులు ఆయన నియోజకవర్గంలో హామీ ఇచ్చిన విధంగా బందు చేశారు. ఇక్కడ కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కోలుకోవడానికి తక్షణమే బెల్ట్ షాపులు బందు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని బీఎస్పి పార్టీ పక్షాన కూడా జరుగుతుంది. లేకపోతే ఎక్సైజ్ స్టేషన్ ను మహిళలతో ముట్టడిస్తామని హెచ్చరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ , బీఎస్పి జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు , మండల కార్యదర్శి పంది పెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలను అడ్డుకుంటే తరిమికొడతాం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి సోమవారం ఎల్ఎండి కాలనీలో విలేకరుల సమావేశంలో రసమయి బాలకిషన్‌పై తనదైన శైలిలో విమర్శల దాడి చేశారు.గ్రామసభలపై రసమయి కుట్రలు "రసమయి గారు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తామంటే మీకు జలదోషమొచ్చిందా? ఎవరైనా గ్రామసభల్లో అడ్డంకులు సృష్టించేందుకు వస్తే, కుక్కలు తరిమినట్టు తరిమి కొడతాం," అంటూ మోరపల్లి రమణారెడ్డి నిప్పులు చెరిగారు. గ్రామసభలు అంటే ప్రజల అభ్యున్నతికి ఒక వేదిక, కానీ రసమయి దాన్ని తన రాజకీయ పావుగా ఉపయోగించాలనుకుంటున్నారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పథకాల అమలు మీకు ఇష్టం లేదా?" ప్రభుత్వం తొలిసారిగా నాలుగు ముఖ్యమైన పథకాల ద్వారా నిరుపేదల జీవితాలను మెరుగుపరచాలని చూస్తుంటే, రసమయి దాన్ని అడ్డుకోవడం ఏ అర్థం వస్తుందో ప్రజలు అడగాలి. రేషన్ కార్డులు, ఇళ్ల పథకాల ప్రక్రియ ప్రారంభమవుతుండగానే రసమయి గారు దాన్ని అడ్డుకోవడానికి పిలుపునివ్వడం దురుద్దేశపూరితంగా కనిపించదా? అంటూ రమణారెడ్డి ప్రశ్నించారు.కులాసా చేసిన రసమయి గతం "మొదటి సారి ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు రసమయి దగ్గర గుంట భూమి కూడా లేకుండా, తన భార్య పేరిట సిద్దిపేటలో ఒక్క ఇల్లు మాత్రమే ఉందని ప్రచారం చేసుకున్నారు. ఆ గోచి గొంగడితో పేదల మనసు దోచిన రసమయి, ఇప్పుడు కోట్ల విలువైన విల్లాలు ఎలా నిర్మించుకున్నారో మాకు చెబుతారా?" అంటూ రమణారెడ్డి చురకలంటించారు."ఆస్తులు లేవంటారు, గడ్డికి వేలంటారు" గుండారంలో ఇల్లు, కొంపెల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, బోయినపల్లిలో బంగ్లా.. ఇన్ని కట్టుకున్న రసమయి అసలు ఈ డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది? ఇది అవినీతి సొమ్ము కాదంటారా? అని రమణారెడ్డి సూటిగా ప్రశ్నించారు."రసమయి అవినీతి గురించి మాట్లాడే ముందు మీ ఇంటి అద్దాలు గట్టిపడాలనుకుంటే చాలు. మరి బహిరంగ విచారణకు సిద్ధమా?" అని ఆయన సవాలు విసిరారు.గ్రామసభలను అడ్డుకుంటే భరించమంటారా? రసమయి కుట్రలకు కాంగ్రెస్ పార్టీ భయపడదని, గ్రామసభలను విజయవంతంగా నిర్వహించేందుకు తమ మద్దతు ఉంటుందని రమణారెడ్డి స్పష్టం చేశారు.కానీ ప్రజలకు ఇప్పుడు ఆ రుచి పడటం లేదు," అంటూ రమణారెడ్డి చమత్కరించారు. ఈ కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బూదారపు శ్రీనివాస్, ఎండీ హసన్, మార్క నర్సయ్య, పోలు రమేశ్, గోదారి శెట్టిబాబు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి,ఆసిఫ్ పాషా, పెంట వినోద్, ఎండీ రజాక్, తాళ్లపల్లి శ్రీనివాస్, అలువాల కుమార్, దుర్గాప్రసాద్, మాచర్ల శ్రీనివా సి పాల్గొన్నారు,

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**పోచంపల్లి పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ**



**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూరు మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్ లో ఆరోవ తరగ తి నుండి పదోవ తరగతి వరకు పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఓ ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7వ తరగతి నుండి 10 తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశాల కోసం ఫిబ్రవరి 28వ తేది లోపు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థు లకు ప్రిన్సిపాల్ తెలిపారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు అవకాశం సద్విని యోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ కోరారు. పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసు కున్న విద్యార్థులకు ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఆన్లైన్‌లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. 6 తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 18న ఉదయం 10నుంచి 12 గంటల వరకు, 7నుంచి 10వ తరగతి విద్యార్థుల కు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు రూ.125 ఫీజు చెల్లించవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మృతుల కుటుంబాలనురామర్శించిన జివిఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేగురుపల్లి, నిజాయితీ గూడెం గ్రామాలలో స్వప్న, కాల్వ నర్సయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, పోచంపల్లి రేణుక, సామంతుల శ్రీనివాస్, శాత రాజు యాదగిరి, గడ్డి రమేష్, కందుకూరి కుమార్, సంపత్, కనుకుట్ల అభిలాష్, పున్నంమల్లయ్య,అసరిరమేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు తగ్గించేందుకే అవగాహన కార్యక్రమాలు

**రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్**



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలను వీలైనంత ఎక్కువ తగ్గించడమే రోడ్డు భద్రత మాసోత్సవాల ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రోడ్డు భద్రత అవగహన సదస్సుకు ముఖ్య అతిథిగా రాహుల్ హాజరై మాట్లాడారు. వాహనదారులు ఆర్టీఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏటా జనవరిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ ఆర్ టీ ఓ కార్యాలయంలో వాహన దారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన డీటీవో శ్రీకాంత్ చక్రవర్తిని అభినందించారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయి, ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్ట కల్గుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుంది అన్నారు. కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన దారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. డీఈవో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవీఐ రవి కుమార్, ఏఎంవీఐ హరిత, ఆర్డీవో అధికారులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీమహాభారత జ్ఞాన యజ్ఞం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాగంపేట ఆర్యవైశ్య స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే శ్రీ మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం వైదిక కార్యక్రమాలు సోమవారం గాంధీరోడ్డులోని టిటిడి కల్యాణ మండపంలో వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా బాలభవన్ చిన్నారులు వారి సంగీతం పలువురిని ఎంతగానే అకట్టుకున్నాయి.



# ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించాలని,అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వ్యవసాయ అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించాలన్నారు. గ్రామ సభల్లో ప్రజలకు తాగునీరు, టెంట్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రజలందరూ హాజరయ్యేందుకు అనువైన చోట సభ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ గ్రామంలో, ఏ సమయంలో, ఎక్కడ గ్రామ సభ నిర్వహిస్తున్నామో ప్రజలకు తెలిసేలా గ్రామంలో టామ్ టామ్ చేయించాలని అన్నారు.గ్రామాలకు టీములవారీగా అధికారులను నియమించామన్నారు. వారంతా ప్రభుత్వం నిర్ణయించిన గ్రామసభ విధి విధానాలను పాటించాలని ఆదేశించారు. అధికారులు అంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్ల కాగితంపై దరఖాస్తు ఇచ్చినా తీసుకోవాలని, దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాయత్ భాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

# సోలార్ మోడల్ గ్రామంగా రేకొండ

**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలం లోని రేకొండ గ్రామ విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ ప్రభుత్వం అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో మన గ్రామాన్ని సోలార్ మోడల్ గ్రామంగా ప్రకటించడం జరిగిందని, అందువల్ల ఈ పథకం లో భాగంగా ప్రతి ఇంటికీ పైసా ఖర్చు లేకుండా సోలార్ కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యుత్ శాఖ అధికారి మేక రమేష్ బాబు తెలిపారు. వీరు మాట్లాడుతూ దీనికి సంబంధించిన పూర్తి భారం ప్రభుత్వమే భరిస్తుందని, ఈ సదుపాయం వల్ల ప్రతి గృహ విద్యుత్ వినియోగదారునికి మీరు వినియోగించిన విద్యుత్తు పోను మిగులు విద్యుత్ కు సంబంధించిన అమోంట్ ను మీ బాంక్ ఖాతాలో జమ చేయబడును. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగిచుకోగలరనీ విద్యుత్ శాఖ జిల్లా అధికారి రమేష్ బాబు గారు తెలియజేశారు. కాబట్టి గ్రామ ప్రజలు చేయవలసిందల్లా మంగళవారం రోజున మా సిబ్బంది మీ ఇంటికీ వచ్చినప్పుడు వారు అడిగిన సమాచారం ఇచ్చి వారికి సహకరించగలరని కోరారు. దుకు గాను మీవద్ద ఉండవలసిన డాక్యుమెంట్స్ 1 లేటెస్ట్ కరెంట్ బిల్లు, 2 ఆధార్ కార్డు, 3 బ్యాంక్ పాస్ బుక్, 4 మొబైల్ నంబర్ (ఓటీపీ గురించి) అందుబాటులో ఉంచుకోవాలన్నారు

# అంబేద్కర్ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుంది

## అంబేద్కర్ పై కాంగ్రెస్‌ది కపట ప్రేమ

## ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ లోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ అన్నారు. గత 75 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ డా. భీమ్ రావు అంబేద్కర్ ను పలుమార్లు అగౌరవపరిచిందన్నారు. అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు.రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ ది అన్నారు. కాంగ్రెస్ విభజన ఎజెండాకు వ్యతిరేకంగా దేశాన్ని రక్షించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా బిజెపి ఎప్పుడు అంబేద్కర్ అడుగజాడల్లోనే నడుస్తుందన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బిజెపి కృషి చేసిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం కోసం కృషి చేసేందుకు , శాశ్వత స్ఫూర్తిని రగిలించేందుకు అంబేద్కర్ జీవితానికి సంబంధించిన కీలక ప్రదేశాలను బిజెపి మోడీ ప్రభుత్వం పంచ తీర్థంగా మార్చిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటతోనే 370 ఆర్టికల్ రద్దు జరిగిందన్నారు. బిజెపి రిజర్వేషన్ లను పొడిగించిందని, అట్రాసిటీ చట్టాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. బిజెపి అంబేద్కర్ ను గౌరవిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తుంటే కాంగ్రెస్ బిజెపి పై దుష్ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని , సంవిదాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పార్టీ నిర్దేశించిన మేరకు కార్యక్రమాలు విజయవంతంగా జరగాలన్నారు. షెడ్యూలు కులాలు,తెగలు,మేధావులు, స్త్రీలు,యువత వంటి వర్గాల్లో కాలేజీలు, హాస్టల్లో ప్రచారం నిర్వహించాలని, రాజ్యాంగ ప్రతులు పంపిణీ చేయాలన్నారు. 26వ తేదీ రిపబ్లిక్ డే వేడుకల రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించడంతోపాటు, భారత రాజ్యాంగ విలువలు సూత్రాల గురించి ప్రజల్లో తగిన అవగాహన కల్పించి సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారు రాజేంద్ర ప్రసాద్, కొమల ఆంజనేయులు, కన్నెబోయిన ఓదెలు ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకుడు వాసాల రమేష్ ,బీజేపీ సవిధన్ జిల్లా కో ఆర్డినేటర్ జాడి బాల్ రెడ్డి ,ఎడవెల్లి శశిధర్ రెడ్డి ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి ,ఎర్రవెల్లి సంపత్ రావు, జిల్లా అధికార ప్రతినిధిలు బొంతల కల్యాణ్ చంద్ర, అలివెలి సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, పుప్పాల రఘు ,మండల అధ్యక్షుడు, మాజీ మండల అధ్యక్షుడు, జిల్లా నాయకులు, సంవిధన్ మండల కో ఆర్డినేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో ఖమ్మం జిల్లా లో జరగనున్న 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్17(బాలికల) క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని సి.హెచ్.సాహితి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల జగిత్యాల లో జరిగిన అండర్17(బాలికల) జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో సాహితి అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంద న్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు.

# ఆల్ఫోర్స్‌లో ప్రీమియర్ బ్యాంకర్ శిక్షణ




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో ఇన్ఫోసిస్, ఐసీటి అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించిన 15 రోజుల, 100 గంటల ప్రీమియర్ బ్యాంకర్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి, ఐసిటి అకాడమి అధిపతి గోపాల్ హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంబించారు. ముఖ్య అతిథి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి గొప్ప వేదిక అన్నారు. ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలు అందిస్తున్న ఈ తరహా అవకాశాలను ఉపయోగించుకొని, తమ భవిష్యత్ లో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని,“ అని తెలిపారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింది ఉమెన్స్ ఎంపవర్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా ఈ శిక్షణను అందిస్తున్నట్లుగా తెలిపారు.అనంతరం గోపాల్ మాట్లాడుతూ తన ప్రసంగంలో, “15 రోజుల పాటు 100 గంటల శిక్షణ అనేది ఈ కార్యక్రమానికి ప్రత్యేకత అని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఆధునిక అంశాలను కవర్ చేస్తుందన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను వారి కెరీర్లో ముందుకు తీసుకెళ్తాయి,“ అని అన్నారు.ఈ శిక్షణలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన డిజిటల్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ అనలిటిక్స్, కస్టమర్ రిలేషన్స్ మేనేజ్మెంట్, ఆధునిక బ్యాంకింగ్ టూల్స్ వంటి విభాగాల్లో ఇన్ఫోసిస్ నిపుణులు ఫిబ్రవరి 7వ తారీఖు వరకు శిక్షణా తరగతులను నిర్వహహిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దినేష్, శిక్షకురాలు చంద్రవదన, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, టి.పి.ఓ., అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయండి

### -- సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ప్రజా ఉద్యమాల సారథి, పేద ప్రజల గొంతుక సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత




కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అవుతారని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, విజయ రాఘవన్ తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం 25న జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్, వద్దూరి కిషోర్, దండిగారి సతీష్, శాఖ కార్యదర్శి చల్ల కుమార్, సుంకర కుమార్, కేసారి రమేష్, ఇరవేణి మహేందర్, పుట్టపాక రాజేందర్, ఎస్. శ్రీనివాస్, ఎడ్ల మహేందర్, జి. కుమార్, కే. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హెచ్ఎం రాములు పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం జిల్లా తుక్కుగూడా మండలం జెడ్పిఎస్ఎస్ హెచ్ఎం రాములు పైన దాడి చేసిన దుండగులను శిక్షించాలని, ఈ సంఘటనకు ప్రేరేపించిన దోషుల మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం




శోచనీయమని, మరోసారి ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులం ఒక్కటై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, ఎస్. చక్రధర్, అల్లి శ్రీనివాస్, కనకం వెంకటస్వామి, డి. సదానందం, ఆర్. భాస్కర్, ఎం. రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర నాయకులు మ్యాక రాములు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

ఈనెల 18వ తేదీన జమ్మికుంట తహశీల్దార్ కు కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య చేసిన ఫిర్యాదు కేవలం రాజకీయంగా, వ్యక్తిగతంగా గిట్టని కొందరు వ్యక్తులు చేసిన అసత్యపు ఆరోపణలతో చేసిన ఫిర్యాదు అని, దానిపై విచారణ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరపల్లి మాజీ సర్పంచ్ భూయిని సమ్మయ్య జమ్మికుంట మండల తహశీల్దార్ రమేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. మాజీ సర్పంచ్ నైన నాపై చేసిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవమైనదని, భూముల తగాదాలు లేవని, కేవలం రాజకీయ, వ్యక్తిగతంగా గిట్టని కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి, నాపై తప్పుడు ఆరోపణలతో చేసిన ఫిర్యాదు మాత్రమేనని ఆయన తెలిపారు. తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసిన వ్యక్తులపై తగు విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

## మాల మహానాడు నాయకులపై కేసు నమోదు చేయాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు నాయకులు పసుల రామ్మూర్తి, జూపాక సుధాకర్ లపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని



ప్రజాసంఘాలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అన్నారు. సోమవారం వారు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగల కోసం, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కోసం కృషి చేస్తున్న మంద కృష్ణ పై మాల మహానాడు నాయకులు విమర్శలు చేయడం వారి అవివేకంనకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్న మందకృష్ణ పై మాల మహానాడు నాయకులు తమ తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, మొలుగూరి ప్రభాకర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకుడు కలవల మల్లయ్య, అడ్వకేట్ కలకోటి శ్రావణ్, బొడ్డు సంజీవ్, మొలుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పత్తి క్వింటాల్ కు గరిష్ట ధర రూ. 7,350

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడిపత్తి 311 క్వింటాళ్ల 30 వాహనాలలో సోమవారం రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ. 7350, మోడల్ ధర రూ. 7150, కనిష్ట ధర రూ. 6800 పలికింది. కాటన్ బ్యాగ్స్ లలో 8 క్వింటాళ్లు ఆరుగురు రైతులు విక్రయానికి తీసుకు వచ్చారు. గరిష్ట ధర రూ. 6500, మోడల్ ధర రూ. 6400, కనిష్ట ధర రూ. 6300 పలికిందని మార్కెట్ సెక్రటరీ ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## నేటి నుండి పంచాయితీల్లో గ్రామ సభలు

**వీణవంక, ప్రభాత వార్త:**

నేటి నుండి ఈనెల 24 వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతు భరోసా, ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులపై మండలంలోని 26 గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఎం. శ్రీధర్, తహశీల్దార్ జి. శ్రీనివాస్ లు




సోమవారం తెలిపారు. అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామ పంచాయితీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంక మండలాన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. గ్రామ సభలు నిర్వహించే రోజు ప్రజలకు తెలిసేలా కార్యదర్శులు దండోరా వేయించడం జరుగుతుందన్నారు. గ్రామ సభలు జరిగే రోజు ఆయా గ్రామాల్లోని ప్రజలు హాజరై సమాచారాన్ని తెలియజేయడంతో పాటు సరైన లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కరణ్ కుమార్, ఉప తహశీల్దార్ నిజామొద్దీన్, ఎంపిఓ సురేందర్, పశు వైద్యాధికారి శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

తుక్కుగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములుపై ఇటీవల జరిగిన దాడికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కమలాపూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కుల, మత విభేదాల కారణంగా తమపై ఇటీవలి కాలంలో దాడులు పెరుగుతున్నాయని ఉపాధ్యాయులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి శిక్షించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల యుటిఎఫ్, టిపిటిఎఫ్, డిటిఎఫ్ మొదలగు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాములుపై దాడిని ఖండిస్తూ న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల అనారోగ్యంతో హుజురాబాద్ కు చెందిన నిరుపేద వైశ్యుడు మాడ మహేందర్ మృతి చెందగా ఆయన కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం సోమవారం 1.18 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబ పరిస్థితిని గమనించిన ఆర్యవైశ్య సంఘం విరాళాలు సేకరించి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు గందె శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్, కార్యదర్శి శంకర్, కోశాధికారి రేణికుంట్ల సురేష్, ఉపాధ్యక్షులు పాల కృష్ణమూర్తి, చందా విద్యాసాగర్, భూపతి లచ్చన్న, ఐత సురేందర్, అప్పన రమేష్, చందా నగేష్ పాల్గొన్నారు.



# వేగవంతంగా ఎటిసి సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఎటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఎటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 6 ట్రేడ్‌లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐకు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్‌స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. చివరి దవలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపల్ వెంకట రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. ఎఎన్ఎంల ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం అమలు చేసే 4 కార్యక్రమాల లబ్దిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ కొరకు వేడుకల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.







## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని అన్నారు. తొందరపాటు తనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపటంతో నడిపే వారితో పాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుందని, దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్‌లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జాహెద్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు ప్రమాదాలు

**– గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ ఇ.సురేష్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహించడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ ఇ.సురేష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ సురేష్ యైటింక్లయిన్‌కాలనీలోని సిరికే బస్టాండ్ వద్ద వాహనదారులకు, యువకులకు, వ్యాపారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే మొదలు గమ్యం చేరే వరకు ధ్యాస మళ్లించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో వెళ్లే వారు సీటు బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి నడపటం వల్ల వాహనంపై నియంత్రణ ఉండదని, తద్వారా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఎవరూ కూడా సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ రోడ్డు ప్రమాద రహిత సమాజంలో భాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కనకయ్య, రవి కుమార్ తదితరులున్నారు.

## సేఫ్టీ ఆఫీసర్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1లోని జిడికె 11వ ఇంక్లయిన్‌లోని సిఎం వన్ సెక్షన్‌లో ప్యానల్ ఇన్‌ఛార్జిగా పని చేస్తున్న మెరుపూరి మల్లేశం సేఫ్టీ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా టిబిజికెఎస్ 11వ గని పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ కేంద్ర కమిటీ నాయకులు మోదుంపల్లి రాజేశం, బ్రాంచి కమిటీ నాయకులు పల్లె సురేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ గొల్ల మల్లేష్, ఫిట్ కమిటీ నాయకులు రవి కిరణ్, సందీప్, అశోక్, సురేష్, మజీద్, రాజు, రంజిత్ తదితరులున్నారు.

## సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు
అంతటి అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ గ్రంథాలయానికి మహర్దశ రాబోతుంది. సోమవారం గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రంథాలయానికి నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం, స్త్రీ పురుషులకు వేరువేరు రీడింగ్ రూములు, నూతన ఫర్నిచర్ తో పాటు గ్రంథాలయ ఆవరణలో ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణం తదితర వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత వారిని పిలిచి పనులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రంథాలయాల్లో విజ్ఞాన బుక్ లతోపాటు గ్రూప్స్ కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగిందని గౌడ్ తెలిపారు నిరుద్యోగులు ,యువకులు ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సందర్శించి వాటిని వినియోగించుకోవాలని చైర్మన్ సూచించారు. తన వెంట కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం

కల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు ఇప్పలపల్లి గ్రామాల్లో నిక్షయ్ శివర్ కార్యక్రమములో భాగంగా సోమవారం టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ టీ బి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. తరచు దగ్గు, జ్వరము ,ఆకలి మందగించడం తదితర లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వస్తే పరీక్షలు నిర్వహించి టీబీ నిర్ధారణ అయితే తగిన మందులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. టీబి కి ప్రభుత్వం మందులు ఇస్తుందని కోర్స్ వాడితే టీబి పూర్తిగా తగ్గిపోయి ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ శ్రీనివాస్, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈ ఒ శ్రీనివాస్ వినీత్, ఏఎన్ఎం సరోజన, ఆశా వర్కర్లు శారద, మోనిక, భూలక్ష్మి ,సరోజన తదితరులు పాల్గొన్నారు.

## దుమ్కా జిల్లా కలెక్టర్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



జార్ఖండ్ రాష్ట్రంలోని దుమ్కా జిల్లా కలెక్టర్ దొడ్డ ఆంజనేయులు గోదావరిఖనిలోని దుర్గానగర్‌లో గల వారి బంధువుల ఇంటికి సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా దుర్గానగర్ కాలనీ అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి జక్కుల నారాయణ ఆధ్వర్యంలో కాలనీవాసులు కలెక్టర్‌కు శాలువా కప్పి, బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్‌కు వివరించారు. కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలపై కాలనీవాసులకు కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అమరేందర్, ఆంజనేయులు, స్వామి గౌడ్, దేవేందర్ రెడ్డి, శంకర్, బుచ్చిరెడ్డి, కంది రవీందర్ రెడ్డి, దామోదరాచార్యులు, కొల్లూరి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ తదితరులున్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా పరేడ్ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో పాఠశాలల ప్రిన్సిపల్స్‌తో సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 26న ఉదయం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దేశ భక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నృత్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పర్సనల్ డిజిఎం డి.కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, హనుమంత రావు, కో ఆర్డినేటర్లు మేడి తిరుపతి, నగునూరి రవి కుమార్ తదితరులున్నారు.

# సర్వే పారదర్శకంగా చేపట్టాలి..కలెక్టర్ పమేలా సత్పతి

రామడుగు ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్దిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలన్నారు. నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు. ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 202324లో కనీసం 20 రోజులు ఉపాధి పని



చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ టూఅధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో త్రివేదిక తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

గంగాధర.. ప్రభాతవార్త



ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని. రైతులు సాగు చేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దక్కుతుందన్నారు. గంగాధర గడ్డపై గోదారమ్మను పరవాళ్ళు తొక్కించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అపర భగీరథుడిగా మారాడని కొనియాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో 10 ఏండ్లలో ఒక్కసారి కూడా జనవరి మాసంలో నీటిని విడుదల చేయలేదని గుర్తు చేశారు. పంటలు ఎండిపోతున్నాయి సాగునీరు విడుదల చేయించాలని రైతుల కోరితే రాళ్ల వాన పడి పంటలు ఎండిపోయాయి అనుకోవాలని రైతులను అవమానపరిచిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులదని గుర్తు చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బూరుగు గంగన్న, వొడ్నాల యగ్నేష్ రాచమల్ల భాస్కర్, గంగాధర సుదర్శన్, నాగేందర్, పడాల రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, నగేష్, గుజ్జుల బాపురెడ్డి, నరస గౌడ్, అట్ల రాజిరెడ్డి, బత్తిని సత్తయ్య, మోహన్ రెడ్డి, జారతి సత్తయ్య,రాజేశం, మ్యాక వినోద్, ఆది పెల్లి శ్రీనివాస్, కరీం, సంపత్, కుమారస్వామి, ముచ్చె శంకర్, పల్నాటి శంకర్, మధు, కర్ణాకర్, రైతులు పాల్గొన్నారు

# చొప్పదండి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండిలయన్స్ క్లబ్ 17వ చార్టర్ నైట్ వేడుకలు లయన్స్ భవన్ ఘనంగా నిర్వహించార ఈ సందర్భంగా పలురు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు ఈ సందర్భంగాఒక రైతు కి ఉచితంగా స్ప్రేయర్, నిరుపేద మహిళకు కుట్టు గోమిషన్ మరియు చలికాలంలో చలికి ఇబ్బంది పడుతున్న 20 మంది నిరుపేదలకు దాతల సహకారంతో దుప్పట్లు లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు అందజేశారు జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు చొప్పదండి క్లబ్ సేవలను అభినందించి భవిష్యత్తు లో మరిన్ని సమాజ సేవలు అవసరార్థులను గుర్తించి సేవలు చేయాలని తెలిపారు. క్లబ్ అధ్యక్షులు మహేషుని మల్లేశం మాట్లాడుతూ చొప్పదండి లయన్స్ క్లబ్ ను జిల్లా లోనే అత్యుత్తమ క్లబ్ గా నిలబెడతాను అని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ మరియు చార్టర్ నైట్ వేడుకలు నిర్వహించి క్లబ్ చార్టర్ సభ్యులు కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి, పెద్ది లక్ష్మి కాంతం, తాటికొండ శ్రీనివాస్ గారిని ఘనంగా సన్మానించారు. లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి లో నూతనంగా చేరిన 19మంది ట్రస్ట్ సభ్యులను లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం కార్యవర్గం సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, మొదటి ఉప గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం, రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం, క్యాబినెట్ ట్రెజరర్ ఇరుకుల్ల ఆనంద్,వైస్ క్యాబినెట్ సభ్యులు



రామాంజనేయులు, జిల్లా 320జి జిఎంటికో ఆర్డినేటర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా అధికారిక పర్యటన కో ఆర్డినేటర్ పాత శేఖర్, రీజియన్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ కామని శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేషుని మల్లేశం , సెక్రటరీ మామిడి రాజేష్ పవార్, ట్రెజరర్ తొడుపునూరి సత్యనారాయణ,ప్రోగ్రాం చైర్మన్ వల్లాల కృష్ణహరి, ప్రోగ్రాం కో చైర్మన్ తొడుపునూరి లక్ష్మయ్య, క్యాబినెట్ సభ్యులు కొల్లూరి ఆనందం, తాటికొండ శ్రీనివాస్,కొల్లూరి జితేందర్,చింతల రవి,గోళి మధుసూదన్ రెడ్డి, రీజియన్ సెక్రటరీ మునీందర్ రెడ్డి, క్లబ్ సభ్యులు వల్లాల జగన్,నలుమాచు సుధాకర్,దూస రాము,మాదూరి శ్రీనివాస్, కొల్లూరి ఆంజనేయులు, సిరిపురం రాజు తాటిపెల్లి శివ, తాటిపెల్లి అంజయ్య, తాటిపెల్లి సందీప్,బొల్లం సాంబమూర్తి , కోదూరి కృష్ణ మూర్తి, పిట్టల వెంకటేష్, పెద్ది మురళి కృష్ణ, తొడుపునూరి చంద్రశేఖర్ మహిళలు పాల్గొన్నారు

## అన్ని గ్రామాలలో గ్రామసభలు..

### మండల తహసిల్దార్ నవీన్ కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త** మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ పొనగంటి నవీన్ కుమార్ తెలిపారు ఈ మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలపై ఈనెల 21 నుంచి గ్రామసభల నిర్వహణ ఉంటుందని అధికారులు అందరూ విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో వేణుగోపాల్ రావు ఎంపీఓ. వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ గృహ నిర్మాణ శాఖ అధికారి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల రెవెన్యూ పరిశీలకులు పంచాయతీ కార్యదర్శిలు ఈసీలు తదితరులు పాల్గొన్నారు



చొప్పదండి వార్త

## రేషన్ కార్డుల జారీ కోసం వార్డు సభల నిర్వహణ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డుల జారీ కోసం వార్డుల వారీగా వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు ఈ మేరకు పట్టణంలోని 14 వార్డులలో ఈ సభలను ఈనెల 21, 22 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభలలో రేషన్ కార్డు లేని వారి జాబితా ప్రకటిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి

రామడుగు : ప్రభాతవార్త

రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ రాష్ట్రస్థాయిహ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. 46వ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను కరీంనగర్ జిలా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించగా కరీంనగర్ జట్టు విజయకేతనం ఎగురవేసి గోల్డ్ మెడల్ సాధించింది. కరీంనగర్ జట్టు తరఫున ప్రాతినిథ్యం వహించిన అక్షిత్ మెరుగైన ఆటతీరుతో జట్టు గెలుపునకు దోహదపడ్డాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన అక్షిత్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయికృష్ణ, టీచర్స్ అభినందించారు. తమ పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని పలువురు మండల నాయకులు స్థానికులు అభినందించారు



## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి సేవలు..

### జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

**చొప్పదండి ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించు కోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు ఆసుపత్రికి వస్తున్న ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లను పరిశీలించారు ఆరోగ్యం మహిళ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ప్రసవాలను పెంచేలా చూడాలని వైద్యాధికారి డాక్టర్ అరుణలు కోరారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శోభ పలువురు ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు



వేములవాడ వార్త

# మానాలలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీని బహిష్కరించిన వేముల ప్రశాంత్ రెడ్డి

**రుద్రంగి ప్రభాత వార్త:**
రుద్రంగి మండలం మానాల గ్రామంతో పాటు గిరిజనతండా గ్రామపంచాయతీలకు సంబందించిన 14 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసేందుకు రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆహ్వానించగా ఆయన బహిష్కరించినట్లు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కళ్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం మీద నెల రోజులు గడిచిన ఇప్పటికి తులం బంగారం ఇవ్వక మా టతప్పినందుకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కస్తున్నట్లు తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం వెంటనే తులం బంగారం పథకాన్ని మొదలుపెట్టాలని, ప్రభుత్వం వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న లబ్దిదారులకు కూడా తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. చెక్కులను పలు గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారా గ్రామంలోనే నేరుగా లబ్దిదారులకు అందజేయాలని సూచించారన్నారు.

## రుద్రంగి మండల బిసి సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

**రుద్రంగి ప్రభాతవార్త:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశానుసారం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం ఆధ్వర్యంలో రుద్రంగి మండల బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. రుద్రంగి మండల అధ్యక్షులుగా మీసాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గా పిలమారపు ప్రవీణ్,ఉపాధ్యక్షులుగా సుడిగెపు పరుశురాం,కోశాధికారిగా లంకదాసరి శ్రీనివాస్, మండల కార్యదర్శులుగా లింగంపల్లి జయంత్ , కాసోజి విటల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నంద్యాడపు సాయికృష్ణ కార్యవర్గ సభ్యులుగా మర్రిపెల్లి రవి, ఉప్పులూటి రవి,బొమ్మెన స్వామి, గట్ల రాజు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం మాట్లాడుతూ నూటికి 60 శాతం ఉన్న బీసీకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని స్థానిక ఎన్నికల్లో 27 శాతం ఉన్న రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, చందుర్తి మండల అధ్యక్షులు కొమరబండ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం శోచనీయం

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**

**వేములవాడ, ప్రభాతవార్త.**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సిబ్బందితో కొరతతో భక్తులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం శోచనీయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా దేవాలయాల ఉద్యోగుల బదిలీలు దేవాదాయ శాఖ చేపట్టిందని, ఈ నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో పని చేస్తున్న యాదగిరి గుట్ట నుంచి బదిలీపై వచ్చిన ఎఈఒ రమేష్‌బాబు, పర్యవేక్షకులు శ్రీలత, రాజన్ బాబులు మళ్లీ ఇతర కారణాల వల్ల యాదాద్రి ఆలయానికి డిప్యూటేషన్ బదిలీ చేయించుకొని అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని, ఇంకా మరికొందరు ఉద్యోగులు డిప్యూటేషన్ పద్ధతిన ఇతరత్రా ఆలయాల్లో పని చేస్తున్న సందర్భంగా రాజన్న ఆలయంలో సిబ్బందితో కొరతతో తోటి ఉద్యోగుల మీద పని భారం వలన భక్తులకు మెరుగైన సేవ చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని, రాబోయే శివరాత్రి మహాజాతర సమీపిస్తున్న తరుణంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఈ డిప్యూటేషన్లను రద్దు చేసి రాజన్న ఆలయానికి బదిలీ చేసి భక్తులకు నాణ్యమైన సేవ అందించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.



## బిఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు చేయడం అవాస్తవం

**కేటీఆర్ పై విమర్శలు అర్థరహితం**
**కాంగ్రెస్ నాయకులవి కుట్రపూరితమైన ఆరోపణలు**
**బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాట్ల మధు**

**తంగళ్ళపల్లి, జనవరి 20,ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు చేయడం అవాస్తవం.కేటీఆర్ పై విమర్శలు అర్థరహితం.. కాంగ్రెస్ నాయకులవి కుట్రపూరితమైన ఆరోపణలు అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాట్ల మధు అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు మంద బుద్ధితో మతిలేక మాట్లాడుతున్నారు అని విమర్శించారు.దేశాయిపల్లె గ్రామ శివారులో బిఆర్ఎస్ నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారు అనడం అవాస్తవం అన్నారు.1982 లో కాంగ్రెస్,టీడీపీ ప్రభుత్వాలు ఇచ్చినా పట్టాలు అని, ఆ విషయం తెలియకుండా కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నేతల కబ్జాలు చేశారు అని ఆరోపించడం సిగ్గుచేటు అని అన్నారు.1982లో జరిగిన విషయంలో కేటీఆర్ కు ఏం సంబంధం,పనికట్టుకుని కేటీఆర్ ను బద్నాం చేసే కుట్ర తప్ప ఏం లేదన్నారు.దేశాయిపల్లెకు గ్రామానికి వెళ్లి ప్రజల సమక్షంలో ఎవరిదో తప్పో తేల్చుకుందామని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు.కాంగ్రెస్ నాయకుల చిట్టా ఉంది త్వరలో బయటపెడతామని పేర్కొన్నారు.మానేరు వాగును కబ్జా చేసిన నాయకులు కూడా ఉన్నారని ఆరోపించారు.భూకబ్జా ల విషయంలో సొంత పార్టీ నేతలు ఉన్న విడిచి పెట్టట్లేదని ప్రగల్భాలు పలికిన నేతలు ఇప్పుడు ఏం చేస్తున్నారని అన్నారు.రేషన్ షాపుల మంజూరు,భూముల వ్యవహారంలో తలదూరుస్తూ వసూళ్ల పర్వానికి పాల్పడ్డారని అన్నారు.బిఆర్ఎస్ నాయకులకుపై అక్రమ కేసులు బనాయించి జైల్లోకి పంపడం ఏమాత్రం పద్ధతి కాదన్నారు.కేటీఆర్ తో పని చేసుకొని లబ్ది పొందిన నేతలు,కేటీఆర్ ను విమర్శించడం శోచనీయమన్నారు.మరోసారి కేటీఆర్ పై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో కొయ్యడ రమేష్,సిలివెరి చిరంజీవి,అవధూత మహేందర్,కుర్మా రాజయ్య,గుండు ప్రేమ్ కుమార్,ఎన్నమనేని అమర్ రావ్,నవీన్ రెడ్డి,నరేష్, రమేష్,భగవాన్,జీవన్,సయ్యద్ అఫ్రోజ్,రాజేశ్వర్ తదితరులున్నారు..

## కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**- ధర్మారం జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన**

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. కొనరావుపేట మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి ఫోక్సో చట్టం, గంజాయి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా తాకరాని చోట తాకితే బిగ్గరగా అరవడం, తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేయాలని అన్నారు. ఎవరైనా వేధిస్తే బాలికలు వెంటనే పోలీసులకు గానీ, తల్లిదండ్రులకు గానీ సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెదులుతూ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. చెడు వ్యసనాలకు, చెడు మార్గాలకు పోకుండా సన్మార్గంలో నడిచి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, ఎస్ఐ రాహుల్ రెడ్డి తదితరులున్నారు.

## బండపల్లి అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

**చందుర్తి జనవరి 20 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిన్నారి రిహన్స్ మూడవ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారి బాబుచే కేక్ కోయించారు, ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు జన్మదిన వేడుకలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, అలాగే గర్భిణిలకు శ్రీమంతం నిర్వహించడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను చిన్నారులు, గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. అలాగే మల్యాల 3 అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అనిత పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ఎఎస్ఐ కన్నిరాం**

**రుద్రంగి ప్రభాత:**



రుద్రంగి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఎఎస్ఐ కన్నిరాం అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్త, ఇందిరాచౌక్ వరకు విద్యార్థులతో కలిసి ఎఎస్ఐ కన్నిరాం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని సూచించారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరుగవన్నారు. వాహనాలు నడిపేముందు వాహన ధృవీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిలతో పాటు ఉపాధ్యా యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- 202 దరఖాస్తుల స్వీకరణ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా సమకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వీకరించారు. దరఖాస్తులు సకాలంలో పరిష్కరించే బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజావాణిలో అదనం కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మంథని పట్టణం అభివృద్ధి కోసం పలు తీర్మానాలు

## చివరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగిసినా చివరి పాలక మండల్ సమావేశం సోమవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 11, 13 వ వార్డు సంబంధించి ఎం ఎస్ ఆర్ నగర్ (ముస్కుల నారాయణరెడ్డి నగర్), పోచమ్మ డబుల్ బెడ్ రూమ్ ఏరియాకి శివ నాగపూరి కాలనీ మరియు 1వ వార్డు పవర్ హౌస్ కాలని ని శ్రీపాద కాలనీగా కొనసాగించుటకు, 1వ వార్డు శ్రీపాద కాలని 10 గుంటల ప్రభుత్వ స్థలంలో 5 గుంటలు బీసీ కమిటీ హాల్ మరియు మరొక 5గుంటల లో తాత్కాలిక గోశాల ఏర్పాటు చేయుటకు మరియు ఇతరత అంశాల మీద తీర్మానం చేశారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అండ దండలతో మంథని ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమములో భాగంగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అభివృద్ధి పనులద్వారా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు కు రోడ్లు మరియు డ్రైనేజీ ఒక కోటి రూపాయలు 13 వార్డులకు గాను 13.95 కోట్ల రూపాయలు మంజూరి చేయించి ఇప్పటి వరకు 85 శాతం పనులను పూర్తి చేపించడం జరిగింది తెలిపారు. మునిసిపల్ ఆఫీస్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ యందు సెగ్రి గేషన్ షెడ్, డి.ఆర్.సి.సి. కంపోస్ట్ షెడ్, ఆఫీస్ రూమ్, సెక్యూరిటీ రూమ్, టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్ మరియు ఆర్చీల నిర్మాణం కొరకు : రూ. 9.20 కోట్లు మంథని పట్టణములో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు కొరకు : రూ. 6.71 కోట్లువెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం మరియు వివిధ వార్డులలో సైడ్ డ్రైనులు మరియు సి.సి. రోడ్ల నిర్మాణము కొరకు : రూ. 8.14 కోట్లు మంథని మున్సిపాలిటీ లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గసహకారముతో మొత్తం నిధుల ద్వారా : 38.00 కోట్ల రూపాయలు మంజూరి చేయించడం జరిగిందని అన్నారు. నూతన హంగులతో బస్టాండ్ విస్తరణ కొరకు రూ .95 లక్షలు మంథని గోదావరి నది వంతెన నిర్మాణం కొరకు రూ.135 కోట్ల రూపాయలు మంజూరి చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ శ్రీపతి బానయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## ఎపిఎ జి.యం.

రామగిరి ప్రభాతవార్త:



రామగుండం3 ఏరియా, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లతో పాటు, నూతనంగా విధుల్లో చేరిన 18 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జె.యం.ఈ.టి)లకు గత 12 రోజుల పాటు స్థానిక ఎం.వి.టి.సి. నందు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రతతో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహిం చాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ఉత్పత్తి వ్యయం తగ్గించడానికి సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణా తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇంచార్జ్ మేనేజర్ ఎ.శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు యం.వీరన్న, నాగెల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలి

## ఏపీఏ జి.యం

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియాల ప్రాజెక్ట్ గనిలో కాంట్రాక్టు పనులను త్వరగా ప్రారంభించాలని వెన్సర్ కంపెనీ ప్రతినిధులకు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం జీఎం కార్యాలయం నందు వెన్సర్ కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గనిలోని వివిధ పనులకు వెన్సర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టు ప్రకారం ఏప్రిల్ లోపు పనులను చేపట్టాలని, అందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, వెన్సర్ కంపెనీ ప్రతినిధులు కరుణాకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదోపిడీకి గురవుతున్న రైల్వే కాంట్రాక్టు కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రైల్వేలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి అన్నారు. రామగుండం రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రామగుండం రైల్వే డిపో వద్ద సిఐటియు జెండాను యూనియన్ ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి మాట్లాడుతూ దేశంలోని అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన రైల్వే రంగంలో కాంట్రాక్టు కార్మికులు రోజు రోజుకు పెరిగిపోతున్నారని, వారికి ఉద్యోగ భద్రత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంకూరి మహేష్, ఎండి.యాసిన్, కె.తిరుపతి, సరళ, ప్రదీప్, అతీక్, కుమార్ తదితరులున్నారు.

# ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక గురించి నేటి నుంచి అనగా తేదీ 21 జనవరి 2025 నుంచి 24 జనవరి 2025 వరకు జగిత్యాల జిల్లాలోని మండలాలలో , మున్సిపల్ పరిధిలో వార్డు నందు గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల జాబితాను ఎంపిక కొరకు ప్రజల నుంచి ఎలాంటి ఆక్షేపణలు తీసుకొనుటకు జగిత్యాల జిల్లాలో ని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు మరియు గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు అగ్రికల్చర్ ఆఫీసర్స్ తాసిల్దార్ ఎంపీడీవోస్ మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ డివిజన్ అధికారులు మరియు మండల స్పెషల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు రేపటినుండి జరగబోయే గ్రామసభల నిర్వహించుటకు తీసుకోవాల్సిన మార్గదర్శకాలను తెలుపటం జరిగినది ఈ కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డిపిఓ డిఆర్డిఓ డీఎస్ఓ హౌసింగ్ గిఫ్ట్ ఇయ్యి పాల్గొనడం జరిగింది మరియు జిల్లా కలెక్టర్ ప్రజలు ఎట్టి గ్రామ సభలలో పాల్గొని వారికి ఎలాంటి ఆక్షేపదాలు ఉన్న , అర్జీలను సమర్పించుటకు కోరినారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన బత్తుల మల్లయ్య (28) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. టిఎస్ 02 ఇజి 5642 నెంబర్ గల తన హీరో ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా సోమవారం రాత్రి 7.30గంటలకు రామన్నపల్లి దగ్గరలో గల వెంకటేశ్వర స్వామి కమాన్ వద్ద బైక్‌పై నుంచి అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. దీంతో మల్లయ్య తలకు బలమైన గాయమై మృతి చెందాడు. మృతుని భార్య బత్తుల రేనవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



మంథని వార్త

# విజయవంతమైన సింగపూర్ పర్యటన

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పరిశ్రమల, ఐటి మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ సింగపూర్లో మూడు రోజుల పాటు బిజీ బిజీగా గడిపి అనేక రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకుంది. వివిధ రంగాల్లో పేరొందిన ప్రపంచ స్థాయి సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక చర్చల్లో పాల్గొంది. ఆశించిన పెట్టుబడుల ఒప్పందాలతో పాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. దీంతో రెట్టింపు ఉత్సాహంతో దావోసులో జరిగే పారిశ్రామిక సదస్సులో పాల్గొననున్నారు.

# నేటినుండి వార్డుల వారిగా వార్డు సభలు

## మున్సిపల్ చైర్ పర్సన్ రమ సురేష్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



కొత్త రేషన్ కార్డ్స్ మరియు ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో పేర్లు లేని వారు నీటి నుండి జరిగే వార్డు సభలో నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పేండ్రి రమ సురేష్ రెడ్డి తెలిపారు. మీసేవ ద్వారా కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందనీ తెలిపారు. అదే సమయములో ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను కూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారన్నారు. తాజా దరఖాస్తుల సమర్పణ : ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (జాబితాలో లేని వారు) కొత్త రేషన్ కార్డు కోసం మంథని మునిసిపల్ పరిధిలో నిర్వహించే వార్డు సభ సమావేశాల్లో తాజా దరఖాస్తులనుసమర్పించాలన్నారు. అర్హులైన మరియు అవసరమైన వ్యక్తులందరికి రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# వంజరి పల్లెలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని వంజరి పల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ చేతుల మీదుగా క్యాలెండర్స్ ను ఆవిష్కరించి , నోట్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్ర మంలో వంజరి పల్లిలోని మన వంజరి కుల మహిళలు, పురుషులు కులస్తులందరూ ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. తెలంగాణ వంజరి సంఘం (జానపద గాయకులు) జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ మరియు జగిత్యాల వంజరి సంఘం నాయకులు పాపన్క శ్రీనివాస్ , వంజరి పల్లె లోని వంజరి సంఘం నాయకులు లవంగం మల్లేశం , లవంగ గంగారం, లవంగ తిరుపతి, పాపన్క హరీష్ , పాపన్క రవి, పాపనక నాగరాజు, ముల్లెనాగరాజు ,ముల్లె మహేష్ , ఆరె మల్లేశం, నవాత్ మల్లేశం పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి ఒక పుణ్యక్షేత్రమని, ఇట్టి క్షేత్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి క్షేత్రంలో టి యు ఎఫ్ ఐ డి సి కి చెందిన రూ. 15 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణతో కలిసి సోమవారం పనులను ప్రారంభించారు.మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్లు ,డ్రైనేజీ నిర్మాణాలు, చిల్డ్రన్ పార్క్, బస్తీ దావకాన , లక్ష్మీనరసింహా కాలనీ, ఇందిరమ్మ కాలనీల వద్ద ఆర్చీల నిర్మాణం, తదితర అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం చేయడంతో ఆర్థిక వ్యవస్థను పాడు చేశారని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇతర కాంగ్రెస్ పెద్దల సహకారంతో ధర్మపురి లోని సంస్కృతాంధ్ర కళాశాలను తిరిగి పునః ప్రారంభించడం జరిగిందని, ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం పలుసార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశానని, ముఖ్యమంత్రి తమ విన్నపాలపై సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. ధర్మపురిలో బస్సు డిపో తో పాటు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం నీటి సదుపాయం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ నీటి సమస్య పరిష్కారం కాలేదని , అమృత్ పథకం కింద రూ. 2 కోట్లు నిధులను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి వరదతో ప్రజలు ఇబ్బందులు పడకుండా కరకట్ట నిర్మాణం కోసం కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే ధర్మపురి దేవస్థానం అభివృద్ధి కోసం ఎంపీ ల్యాడ్స్ నుండి నిధులను కేటాయిస్తామని, ధర్మపురి అభివృద్ధి కోసం తన వంతు ఎల్లవేళలా సహకారం అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, తహసిల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు, మున్సిపల్ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ నాన్ టీచింగ్ రాష్ట్ర కోశాధికారిగా లస్మక

గొల్లపల్లి ప్రభాతవార్త :



ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా గొల్లపల్లి మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గొరె లస్మక్కను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రస్తుతం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. హైదరా బాదులోని మార్క్స్ భవన్ లో జరిగిన నాన్ టీచింగ్ వర్కర్స్ సమావేశంలో వర్కర్స్ అందరూ లస్మక్క ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ లకు, వర్కర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నాన్ టీచింగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు

## లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎండపల్లి,ప్రభాతవార్త:



లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి పేర్కొన్నారు,ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ను బలోపేతం దిశగా కృషి చేస్తూ,రాబోయే ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా సోమవారం మండలంలోని పాత గూడూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని, జిల్లా కమిటీ సభ్యులు,అలాగే మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా బోయిని భూమేష్, ప్రధాన కార్యదర్శిగా గాలిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మహంకాళి స్వామి,అధికార ప్రతినిధిగా బోయిని మహేందర్, కోశాధికారిగా చిర్ర సూర్యం, ప్రచార కార్యదర్శి రేగుంట రాజేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చెన్న కుమారస్వామి మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను, గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలియ జేశారు.

## స్టడీ టూర్ లో మార్కెట్ కమిటీ పాలకవర్గం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల లో పండిస్తున్న పంటలు మరియు వాటి దిగుబడులు, మార్కెట్ యార్డులో నిర్వహణ గూర్చి తెలుసుకోవడానికి వ్యవసాయ స్టడీ టూర్ కు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో శనగ ,మిర్చి పంటలను పరిశీలించారు పంటల నిర్వహణ వాటి యొక్క దిగుబడు ల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డుల పనితీరు కార్యకలాపాలను అధ్యయనం చేశారు. ఈ స్టడీ టూర్ లో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఒరుగంటి తిరుపతి, కొక్కుల జలందర్, గంగమియా, నక్క రాజయ్య ,చాడ సత్తయ్య, ఊట్కూరి సురేందర్ రెడ్డి, జెరిపోతుల కొమురయ్య, లు ఉన్నారు

## ఫిట్నెస్ ఉన్న బస్సులనే నడిపించాలి

**ఎస్సై చిర్ర సతీష్**

గొల్లపల్లి ప్రభాతవార్త :



పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళ్లటానికి ఫిట్నెస్ ఉన్న బస్సులనే వినియోగించాలని ఎస్సై చిర్ర సతీష్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. వాహనానికి ఫిట్నెస్ , ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని పాఠశాల యాజమాన్యాలకు డ్రైవర్లకు సూచించారు. వాహనంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డ్రైవర్, క్లీనర్ లు ఎట్టి పరిస్థి తుల్లో మద్యం తాగి వాహనం నడపవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం మంజూరుకు ప్రభుత్వ విప్ కు వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లెలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ రైతులు, గ్రామస్తులు ప్రభుత్వ విప్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2020లో శ్రీరాములపల్లి లో సహకార సంఘం ఏర్పాటుకు అధికారులు ప్రకటన జారీ చేయగా అభ్యంతరాలు లేకపోవడంతో సహకార సంఘం ఏర్పాటుకు ఉద్యోగులను కూడా నియమించారని ఆ సమయంలో సహకార సంఘం ఎన్నికలు రావడంతో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించారని ప్రస్తుతం పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న దృష్ట్యా రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండే శ్రీరాములపల్లెలో సహకారం మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇప్పించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామస్తులు విన్నవించారు.ఈ కార్యక్రమంలో రైతులు, నేరెళ్ల గంగారెడ్డి మాజీ సర్పంచ్ , బోయపోతు గంగాధర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , గుండేటి తిరుపతి రెడ్డి(రెడ్డి సం ఘము అధ్యక్షుడు ), మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర సురేందర్,లంబ లక్ష్మణ్, నేరెళ్ల రాజిరెడ్డి, సల్లూరి శోభన్ గౌడ్, శ్రీకోటి రఘుపతి, నేరెళ్ల కర్ణాకర్ రెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాపల్లెలో ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :

మండలంలోని రాపల్లి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఉత్సవాల సందర్భంగా ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో వివిధ గ్రామాల నుండి ఎడ్లబండ్లు పాల్గొనగా మాదాసు వెంకట శివ చర్లపల్లి మొదటి బహుమతి గెలుపొందగా గౌడ సంఘం రాపల్లి ఆధ్వర్యంలో 8 తులాల వెండి,రెండవ బహుమతి షేక్ బాష్మియా తిరుమలాపూర్ కు 6 తులాల వెండి కొల శ్రీనివాస్ గౌడ్ దాత,దావుల మల్లేశం గుల్లకోట మూడవ బహుమతి 4 తులాల వెండి పొన్నం శంకరయ్య గౌడ్ దాత. గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుబతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు పొన్నం శంకరయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గంద్ర సత్యం రావు,కొక్కుల శ్రీనివాస్, వీరబత్తిని నడిపి గంగారాం, బుర్ర గంగారాం గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



జిల్లా పశు సంవర్ధక శాఖ ,పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి, చూడి పరీక్షల శిబిరం నిర్వహించారు. గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల, ఇస్రాజ్ పల్లి గ్రామాలలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి, చూడి పరీక్షల శిబిరంలో 300 పైగా పశువులకు వైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించి చూడి పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్ల నివారణ మందులు అందజేశారు. సెక్స్ సార్టెడ్ స్పెమెన్ పశువులకు వేయించడం ద్వారా పశువులకు ఆడ దూడలు మాత్రమే పుడతాయని రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ డాక్టర్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ తిరుపతి గౌడ్ అన్నారు. అనంతరం అగ్గిమల్ల గ్రామంలో అత్యధికంగా పాల ఉత్పత్తి చేసిన రైతులకు మొదటి, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ రవీందర్ డాక్టర్ తిరుపతి గౌడ్ గోపాలమిత్ర సూపర్వైజర్ షాదుల్లా, గోపాలమిత్రలు రామ్ రెడ్డి, అంజయ్య, శ్రీకాంత్ రవీందర్, నరహరి రైతులు పాల్గొన్నారు

## 21 నుండి 23 వరకు గ్రామసభలు

జూలపల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలకు గ్రామాల వారిగా 21 నుండి 23 వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పద్మజ తెలిపారు. 21న నాగులపల్లి,వీయలపేట, తేలుకుంట, అబ్బాపూర్,కాచాపూర్,22న వడుక పూర్, కీచులాటపల్లి, బాలరాజ్ పల్లి,కుమ్మరికుంట,వెంకట్రావుపల్లి,23న పెద్దాపూర్, కోనరావుపేట, జూలపల్లిలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం



జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**

రామడుగు ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలన్నారు. నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు. ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 202324లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ టూఅధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో త్రివేదిక తదితరులు పాల్గొన్నారు

# విద్య వైద్యం ప్రాథమిక హక్కు

**- విద్య వైద్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి ఒక్కరు విద్య వైద్యం ప్రాథమిక హక్కుగా భావించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని 12వ వార్డు గాంధీ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలను సోమవారం నాయకులతో సందర్శించారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ రావు స్థానిక కౌన్సిలర్ నక్క జీవన్ మాజీ ఎంపీపీ రమేష్ బాబు బొల్లి శేఖర్ మధు గిరిధర్ గంగన్న తిరుపతి జమాలకర్ రావు కొమురయ్య మల్లయ్య హన్మండ్లు నందం గోపాల్ రాజేందర్ అశోక్ గంగాధర్ లక్ష్మణ్ , యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు గుండ మధు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి వినయ్ నాగేంద్ర కిషోర్ విజయ్ వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూరాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రధానంగా విద్య వైద్యం ప్రాథమిక హక్కుగా పేర్కొనాలివిద్యకు సంబంధించి పట్టణాలలో మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణాలకు సంబంధించి స్థలం అనేది సమస్యగా భావిస్తుంటాంగ్రామీణ ప్రాంతాలలో అయితే అక్కడ స్థానికంగా ఉండేటువంటి గ్రామ పెద్దలు స్థలాన్ని కల్పింపచేయటం స్కూల్ భవన నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవుజగిత్యాల పట్టణానికి సంబంధించి నాకు ఉన్న అనుభవంతో 100 ప్రభుత్వ పాఠశాలలు సొంత భవనాలలో నిర్వహింప చేసే విధంగా నిర్మాణం చేసుకోవడం జరిగింది ఏ పట్టణంలో కూడా మున్సిపాలిటీలలో ప్రభుత్వ పాఠశాలలు అన్నీ కూడా సొంత భవనాలలో ని ం ్ వ ్ ా ణ కొనసాగించుకునేటువంటి అవకాశం తక్కువ ఈ గాంధీ నగర్ నిరుపేద వర్గాలు నివాసిత ప్రాంతం దళితులు బలహీన వర్గాలు గాంధీనగర్ గతంలో హై స్కూల్ ప్రైమరీ స్కూల్ అన్ని కలిసి ఉండే అప్పుడు ప్రైమరీ స్కూల్ ని ప్రాంతానికి అందుబాటులో ఉండాలని భావనతోని స్థానికుల సహకారంతో 5 గుంటల భూమి కొనుగోలు చేసి ప్రత్యేకంగా ప్రైమరీ స్కూలుకు స్వంత భవనం నిర్మాణం చేసుకున్నాం హై స్కూల్ సంబంధించి కూడా తరగతి గదులకు కొరత ఉండడంతోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి శీ దీ శి స్పెషల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద 20 లక్షల రూపాయలు మంజూరు పొందడం జరిగింది20 లక్షల తోని 1 + 1 రెండు తరగతి గదులు నిర్మాణం చేసుకుంటే రాబోయే 3 , 4 మాసాలలో తరగతి గదులు పూర్తి జరుగుతే రాబోయే సంవత్సరం పూర్తిగా పిల్లలకు సౌకర్యం కలిగించిన వారిమి అవుతాం అన్న భావన వ్యక్తం చేస్తుజ్ఞగిత్యాల పట్టణానికి సంబంధించి పక్కన అమీనాబాద్ అల్పసంఖ్యక ప్రాంతాలు నివాసిత ప్రాంతం పాఠశాల మంజూరుతో పాటుగా పాఠశాల భవనం కూడా స్థలం సేకరించి నిర్మాణం చేశాం ఇస్లాంపుర ఉస్మాన్ పుర గంజ్ లో తైతనియా స్కూలుకు సంబంధించి పురాతనమైన భవనాన్ని కొనుగోలు చేసి భవన మరమ్మత్తులతోపాటు నిర్మాణం కూడా చేశాం అలాగే కీలగడ్డ పాఠశాలకు సౌకర్యం కల్పించాలని స్థలాన్ని సేకరించి నిర్మాణం చేసి అక్కడ పాఠశాలను నిర్వహిస్తున్నాంమంచినీళ్ళ బావి 12 వార్డులోనే అక్కడ కూడా స్థలాన్ని సేకరించి భవన నిర్మాణం చేసుకొని పాఠశాల నిర్వహిస్తున్నాంవీక్లీ బజార్ హై స్కూల్ గాని ఉర్దూ మీడియం స్కూల్ గానీ కొత్తవాడ స్కూల్ కొత్తవాడ స్కూల్ అక్కడ రైతులు మున్నూరు కాపు సంఘ భవనం నిర్మాణం చేసుకుంటామని స్థలాన్ని సేకరించుకున్నారు వారికి విద్య యొక్క ప్రాధాన్యత తెలియజేసీ వారు సంఘ భవనానికి సేకరించుకున్న స్థలాన్ని కొత్తవాడ హైస్కూల్ కొరకు వారితోనే డొనేట్ చేయించానువిజయపురి హై స్కూల్ నిర్మాణం పూర్తి చేసుకుంటే 100 ప్రభుత్వ స్కూళ్లకు సొంత భవనాలను నిర్మాణం చేసుకున్న వారిమి అవుతాంవిజయపురి స్కూల్ కి కూడా నిధులు 10 లక్షలు పొందడం జరిగింది వేసవి కాలంలో నిర్మాణం పూర్తి చేసుకొని రాబోయే సంవత్సరం సొంత భవనంలో పాఠశాల నిర్వహించుకోవచ్చునాకున్న అనుభవంతోనే విద్య అనేది ప్రధానం నిరుపేద వర్గాలకు విద్య అందుబాటులోకి తేవాలని భావన సంకల్పంతోని జగిత్యాల పట్టణం ప్రాథమిక స్థాయి విద్య హై స్కూల్ స్థాయి విద్యతో పాటుగా ఉన్నత విద్య కూడా ప్రాధాన్యత కల్పింప చేయబడే విధంగా మహిళా డిగ్రీ కళాశాల వాస్తవంగా మహిళా డిగ్రీ కళాశాల దూర ప్రాంతం అయితే వారికి ఇబ్బందికరంగా ఉంటుంది అన్న భావనతోని ఒకప్పుడు ఇరిగేషన్ కార్యాలయం ఉన్నటువంటి భవనాన్ని మహిళా డిగ్రీ కళాశాలకు ఇచ్చి మహిళా డిగ్రీ కళాశాల అది పీజీ కళాశాలగా రూపు దిద్దుకోవడంతోపాటుగా ఈరోజు అటానమస్ స్టటస్ గా ఆ స్థాయికి మనం పెంపొందించుకోవడం జరిగిందిజేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పోలాస వ్యవసాయ కళాశాల ఉపాధి శిక్షణకు సంబంధించి న్యాక్ శిక్షణ ట్రైనింగ్ సెంటర్ ఐటిఐ కళాశాల అన్ని కూడా జగిత్యాల జిల్లా కేంద్రం కాబడటం తోని వైద్య కళాశాల కూడా రావడం జరిగిందితెలంగాణ రాష్ట్రంలో విద్యా సౌకర్యాలు ఉన్నటువంటి పట్టణం ఏది ఉండదు అన్ని సౌకర్యాలు మనం ఇక్కడ కల్పించుకున్నాంఈ రాష్ట్ర భవిష్యత్తు విద్యపై ఆధారపడి ఉంది కాబట్టి నిరుపేద వర్గాల పిల్లలకు సౌకర్యాలు కల్పించాలన్న భావనతోని పక్కన ఉన్న తాటిపల్లి తుర్కకాశి నగర్ నుండి పిల్లలు రెండు కిలోమీటర్ల దూరం నడిచి పోవడం గమనించి ఆ నిరుపేద వర్గాలు వారిని సమీకరించి స్థలం సేకరింప చేయబడే విధంగా వారితో ఒక రెండు గంటల స్థలాన్ని సేకరింపజేసి అక్కడ ఒక 10 లక్షల రూపాయల మంజూరు పొంది రాబోయే సంవత్సరం పూర్తిస్థాయిలో భవనం సదుపాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నాంఅలాగే గాంధీనగర్ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు ఉదయం స్పెషల్ క్లాసులకు వస్తున్నారు కాబట్టి వారికి ప్రేయర్ విరామ సమయంలో టిఫిన్ సదుపాయం కలిపిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు తెలిపారు...

# దావోస్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ

**-రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం పరస్పర చర్చలు**

మంథని ప్రభాతవార్త :



వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొన దానికి వెళ్ళిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మంత్రులు సోమవారం దావోసులో భేటీ అయ్యారు . దావోస్ లోని జ్యూరి ఎయిర్పోర్ట్ లో కలుసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధితోపాటు వివిధ కంపెనీల పెట్టుబడుల గురించి చర్చించారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఇద్దరు ముఖ్యమంత్రులు పరస్పర అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం తెలంగాణ పరంగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అదేవిధంగా తెలంగాణ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ చేయూతని అందించాలని ఆయన కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనడానికి వెళ్ళిన సందర్భంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుసుకుని పరస్పర అవగాహనకు రావడం విశేషం.

# గంజాయి,మతుపదార్ధాలను తరిమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

గంజాయి, మతుపదార్థాలను తరమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని, పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మేరిటేషన్ లాంటివి అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. పద్మనాయక ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై ,గంజాయి లాంటి మత్తు పదార్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దిశా నిర్దేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని, మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు. జిల్లాలో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సైనికుడిగా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు . గంజాయి కి సంబంధించిన సమాచారం కోసం తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 లేదా జిల్లా టాస్కోర్స్ సి.ఐ 87126 56392 ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన అస్త్రం అని, కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందన్నారు . ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమ ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసంతో క్రమ శిక్షణతో, ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు . ప్రతి విద్యార్థి ఒక సారి చేసిన తప్పును మళ్లీ చేయకుండ ఆ తప్పులు నుండి నేర్చుకొని విజయాలు సాధించాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్, బుక్స్ చదవడం లాంటివి అలవర్చుకోవలన్నారు. విద్యార్థిని విద్యార్థుల సోషల్ మీడియా(ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్)కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , నార్కోటక్ బ్యూరో డిఎస్పీ ఉపేందర్, సి.ఐ కృష్ణ, సిబ్బంది, పాటశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

